

కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 28, జూన్ 2026 16 పేజీలు

బతికి ఉన్న వ్యక్తిని రికార్డుల్లో చంపిన
రెవెన్యూ అధికారులు

మంథనిలో భూ వివాదం కలకలం ఆర్ఐ, జీపీవో సస్పెన్షన్..!

ఈ వ్యవహారంలో ఎవరి పాత్ర ఎంత ? .. పూర్తి విచారణకు డిమాండ్



మంథని రూరల్ ప్రభాతవార్త: వ్యవసాయ భూమిని అక్రమంగా పట్టా చేయించుకోవడానికి రెవెన్యూ అధికారుల సహకారంతో బ్రతికున్న వ్యక్తిని రికార్డుల్లో చంపేసి తప్పుడు సర్టిఫికెట్లతో మరొక వ్యక్తికి విలువైన భూమిని పట్టా చేసిన సంఘటన మంథని రెవెన్యూ కార్యాలయంలోని ఆర్ఐ జీపీఓలను జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేసారు. వివరాల్లోకి వెళితే మంథని పరిధిలో ఉన్న శివారులో సర్వే నంబర్ 183/ఏ /2కు సంబంధించిన భూ వ్యవహారం రెవెన్యూ శాఖలో తీవ్ర కలకలం రేపుతోంది. భూమి రికార్డుల్లో అక్రమాలు జరిగినట్లు వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో విచారణ చేపట్టిన ఉన్నతాధికారులు ప్రాథమికంగా విధి నిర్వహణలో నిర్లక్ష్యం, నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు గుర్తించినట్లు సమాచారం.

2లో

నాణ్యమైన విద్యలో రాష్ట్రంలోనే
పెద్దపల్లి నెంబర్ వన్..



ఇదే స్ఫూర్తిని కొనసాగించాలికలెక్టర్ కోయ శ్రీ హర్ష

విద్యార్థుల సమగ్ర అభివృద్ధి, అభ్యసన ఫలితాల మెరుగుదలకు ఉపాధ్యాయులు కృషి చేయాలి

వెంకట పద్మ ఫంక్షన్ హాల్‌లో 14 మండలాల ఉపాధ్యాయులతో జిల్లా స్థాయి సమీక్షా సమావేశం

2లో

పెద్దపల్లి, ప్రభాతవార్త: అభ్యసన ఫలితాల పనితీరు గ్రేడింగ్ సూచికలు, లెర్నింగ్ మేనేజ్‌మెంట్, సమర్థవంతమైన తరగతి గది బోధనపై ప్రత్యేక దృష్టి సారించి, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఉపాధ్యాయులంతా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పిలుపునిచ్చారు. శనివారం పెద్దపల్లిలోని వెంకట పద్మ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయుల జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు.

ఇందిరమ్మ ఇదేమిటమ్మా



ఏడు నెలలుగా బ్యాంకు ఖాతాలోనే మూలుగుతున్న రుణం

ఋణం డబ్బులు ఇవ్వమంటున్న బ్యాంకు, ఐకెపి సిబ్బంది

ముందుగానే ఋణం మంజూరుకు డబ్బులు వసూలు చేసిన ఐకేపి సిఏ

కలెక్టర్ న్యాయం చేయాలని బాధితురాలు వేడుకోలు

శ్రీనిధి రుణానికి కొర్రీలు..
నిలిచిపోయిన ఇంటి నిర్మాణం

2లో



కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త: "దేవుడు వరమిచ్చిన... పూజారి కనికరించనట్టు ".. అనే చందంగా స్వశక్తి మహిళ సంఘ సభ్యులకు శ్రీనిధి రుణ మంజూరులో ఇదేవిధంగా చోటు చేసుకున్న ఘటన కోనరావుపేట మండలం కొలనూరు గ్రామంలో చోటుచేసుకుంది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మెరుగు రజిత అనే స్వశక్తి మహిళ జాగృతి మహిళా సంఘంలో సభ్యురాలుగా ఉన్నది. ఇటీవల ప్రభుత్వం గూడు లేని నిరు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా ఆ జాబితా లో మేరుగు రజిత పేరు ఉన్నది. ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునేదుకు ఆర్థిక పరిస్థితి లేని వారికి ప్రభుత్వం చేయూత గా ఎలాంటి షరతులు విధించకుండా శ్రీనిధి రుణం ద్వారా రూ. లక్ష మంజూరు చేయడానికి ఆదేశాలు జారిచేసింది.

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికతో
పాలన మరింత చేరువ



2లో

పకడ్బందీగా భవిష్యత్తు ప్రణాళికలు రూపకల్పన కార్యక్రమాలు విజయవంతం కావడంపై అభినందనలు

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై జిల్లా అధికారులతో కలిసి సమీక్ష



"ఇందిరమ్మ" ఇదేమిటమ్మా

శ్రీనిధి రుణానికి కొర్రీలు
నిలిచిపోయిన ఇంటి నిర్మాణం
ఏడు నెలలుగా బ్యాంకు ఖాతాలోనే మూలుగుతున్న రుణం
ఋణం డబ్బులు ఇవ్వమంటున్న బ్యాంకు, ఐకెపి సిబ్బంది
ముందుగానే ఋణం మంజూరుకు డబ్బులు వసూలు చేసిన ఐకేపి సిఏ
కలెక్టర్ న్యాయం చేయాలని బాధితురాలు వేడుకోలు



కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త: "దేవుడు వరమిచ్చిన... పూజారి కనికరించనట్టు ".. అనే చందంగా స్వశక్తి మహిళ సంఘ సభ్యులకు శ్రీనిధి రుణ మంజూరులో ఇదేవిధంగా చోటు చేసుకున్న ఘటన కోనరావుపేట మండలం కొలనూరు గ్రామంలో చోటుచేసుకుంది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మెరుగు రజిత అనే స్వశక్తి మహిళ జాగృతి మహిళా సంఘంలో సభ్యురాలుగా ఉన్నది. ఇటీవల ప్రభుత్వం గూడు లేని నిరు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజురు చేయగా ఆ జాబితా లో మేరుగు రజిత పేరు ఉన్నది. ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునేదుకు ఆర్థిక పరిస్థితి లేని వారికి ప్రభుత్వం చేయూత గా ఎలాంటి షరతులు విధించకుండా శ్రీనిధి రుణం ద్వారా రూ. లక్ష మంజూరు చేయడానికి ఆదేశాలు జారిచేసింది. ఈక్రమంలో రజిత ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం కోసం మహిళా సంఘంలో దరఖాస్తు చేసుకుంది. పరిశీలించిన అధికారులు సంఘ సభ్యులు ఆమోదంతో ఏడు నెలల క్రితమే రుణం మంజూరు చేసి తన ఖాతాలో జమ చేసింది. శ్రీనిధి రుణం మంజూరు కోసం మహిళ సంఘం సిఏ రూ.2700 లు తీసుకొని ఏడు నెలలు గడుస్తున్న డబ్బులు ఇప్పించ కుండా ఇబ్బందులకు గురిచేస్తుంది. తనతో పాటు మిగతా మిగతా సంఘ సభ్యులు వచ్చిన రుణం ఇప్పించకుండా బ్యాంకు చుట్టూ తిప్పించుకుం టున్నారు. ఇంద్రమ్మ ఇల్లు నిర్మాణం పునాదుల వరకు నిర్మించినప్పటికీ ఒక్క బిల్లు కూడా రాకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారు. రెక్కడితేగాని డొక్కాడని దీన స్థితిలో ఉన్న తమకు ముగ్గురు పిల్లలతో దేరాలలో నివాసముంటుండగా నిన్న రాత్రి వేంకటేష్ ను ఎలుక కొరకిన పరిస్థితి దాపురిస్తుంది. మా దయనీయస్థితిని చూసి నప్పటికీ రుణం మంజూరు చేయడంలో ఐకేపి, బ్యాంకు అధికారులు కోర్రిలు పెట్టడం ఎంతవరకు సమం జసం అని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా మా ఖాతాలో రూ.లక్ష డబ్బులు ఉన్న వాటికి వడ్డీ పేరిట 8వేలు చెల్లించాలని తమపై ఒత్తిడి తెస్తున్నారని తమ గోడు వెల్లబుచ్చారు.ఉండడానికి గూడు లేక కట్టుకోవడానికి చేతిలో చిల్లి గవ్వ లేక బ్యాంకు అధికారులు, ఐకేపి సిబ్బంది గురి చేస్తున్న ఇబ్బందులు తాళలేక బిక్కు బిక్కు మంటూ జీవనం సాగిస్తున్న వారిపై జిల్లా కలెక్టర్ గరిమా అగ్రవాల్ స్పందించి అధికారులు మంజూరైనా ఋణాన్ని ఇప్పించి ఇందిరమ్మ ఇల్లు కట్టుకునేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇందిరమ్మ ఇల్లు కట్టుకొనిత్తలేరు మెరుగు రజిత, స్వశక్తి మహిళ, కొలనూర్ పది నెలల క్రితం ఇందిరమ్మ ఇల్లు మంజూరైంది, చేతిలో రూపాయి లేకపోవడం తో మహిళ సంఘం లో శ్రీనిధి ఋణం మంజురు దరఖాస్తు చేసుకోగా మంజూరైంది. మంజూరైన ఋణం డబ్బులు బ్యాంకు ఖాతాలో ఉన్నప్పటికీ, రుణం మంజురుకు రూ. 2700 లు చెల్లించి నప్పటికీ, మంజూరైనా రుణం తీసుకోకపోయినా దాని వడ్డీ రూ.8 వేలు చెల్లించాలని ఐకేపి సిబ్బంది ఇబ్బంది పెడుతున్నారు. నా బాధను విని జిల్లా కలెక్టర్ గారిమ అగర్వాల్ స్పందించి నా ఇల్లు కట్టుకునేందుకు సహకరించాలి.



బతికి ఉన్న వ్యక్తిని రికార్డుల్లో చంపిన
రెవెన్యూ అధికారులు

మంథనిలో భూ వివాదం కలకలం ఆర్ఐ, జీపీవో సస్పెన్షన్..!
ఈ వ్యవహారంలో ఎవరి పాత్ర ఎంత ?
పూర్తి విచారణకు డిమాండ్

మంథని రూరల్ ప్రభాతవార్త: వ్యవసాయ భూమిని అక్రమంగా పట్టా చేయించుకోవడానికి రెవెన్యూ అధికారుల సహకారంతో బ్రతికున్న వ్యక్తిని రికార్డుల్లో చంపేసి తప్పుడు సర్టిఫికెట్లతో మరొక వ్యక్తికి విలువైన భూమిని పట్టా చేసిన సంఘటన మంథని రెవెన్యూ కార్యాలయంలోని ఆర్ఐ జీపీఓల ను జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేసారు. వివరాల్లోకి వెళితే మంథని పరిధిలో ఉన్న శివారులో సర్వే నంబర్ 183/ఏ /2కు సంబంధించిన భూ వ్యవహారం రెవెన్యూ శాఖలో తీవ్ర కలకలం రేపుతోంది. భూమి రికార్డుల్లో అక్రమాలు జరిగినట్లు వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో విచారణ చేపట్టిన ఉన్నతాధికారులు ప్రాథమికంగా విధి నిర్వహణలో నిర్లక్ష్యం, నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు గుర్తించినట్లు సమాచారం. ఈ మేరకు సంబంధిత రెవెన్యూ ఇన్స్పెక్టర్ (ఆర్ఐ) జీపీవో లను సస్పెండ్ చేసినట్లు తెలిసింది. సమాచారం ప్రకారం, ఖానాపూర్ గ్రామానికి చెందిన పట్టాదారు నారమళ్ల సమ్మయ్య పేరున్న భూమిని, ఆయన జీవించి ఉండగానే ఆయన మరణించినట్లుగా రికార్డులు సృష్టించి భార్య నారమళ్ల కనుకమ్మ పేరుపై విరాసత్ నమోదు చేశారు. అనంతరం ఆ భూమిని బిర్కా సౌందర్యకు విక్రయించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయం తెలుసుకున్న పట్టాదారు నారమళ్ల సమ్మయ్య తన న్యాయవాది ద్వారా ఎమ్మార్వో కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఫిర్యాదు ఆధారంగా విచారణ ప్రారంభించిన ఉన్నతాధికారులు సంబంధిత రికార్డులను పరిశీలించగా ప్రాథమికంగా అక్రమాలు జరిగినట్లు గుర్తించిన నేపథ్యంలో ఆర్ఐ, జీపీవోపై సస్పెన్షన్ వేటు వేసినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంలో కేవలం ఇద్దరు ఉద్యోగులను మాత్రమే బాధ్యులుగా చూడకుండా, ఈ భూ లావాదేవీలో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా పాత్ర ఉన్న ప్రతి అధికారిని, ఉద్యోగిని గుర్తించి పూర్తి స్థాయి విచారణ జరిపి, తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు, కుల సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటన మంథని ప్రాంతంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. సాధారణ ప్రజలు చిన్నచిన్న భూ సమస్యల పరిష్కారం కోసం ఎమ్మార్వో కార్యాలయం చుట్టూ నెలల తరబడి తిరగాల్సి వస్తోందని, "ఈ ఫైల్ లేదు ఆ ఫైల్ లేదు అంటూ కార్యాలయాల చుట్టూ తిప్పిస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదే సమయంలో ఇలాంటి వివాదాస్పద భూ మార్పిడి ఎలా జరిగిందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. "వ్యక్తి జీవించి ఉండగానే ఆయన భార్య పేరుపై విరాసత్ నమోదు ఎలా జరిగింది? ఏ ఆధారాలు, ఏ ఫైల్ ఆధారంగా ఈ ప్రక్రియ పూర్తయింది? దీనికి బాధ్యత వహించాల్సింది ఎవరు?" అనే ప్రశ్నలు స్థానికుల్లో వినిపిస్తున్నాయి. కొందరు ప్రజలు, డబ్బులు ఇస్తే రెవెన్యూ కార్యాలయాల్లో ఏ పనైనా జరుగుతోందని ఆరోపిస్తున్నారు. ఈ అంశంపై అధికారిక వివరణ కోసం ఎమ్మార్వోను ఫోన్ ద్వారా సంప్రదించే ప్రయత్నం చేసినప్పటికీ, ఆయన స్పందించలేదు. ఈ సంఘటనపై జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ జరిపిస్తే మరి కొంతమంది అక్రమార్కులు బయటకు వచ్చే అవకాశాలు ఉన్నాయి.

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికతో
పాలన మరింత చేరువ

పకడ్బందీగా భవిష్యత్తు ప్రణాళికలు రూపకల్పన
కార్యక్రమాలు విజయవంతం కావడంపై అభినందనలు
ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై జిల్లా అధికారులతో కలిసి సమీక్ష

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక.. తో పాలన ప్రజలకు మరింత చేరువ అయిందని ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జిల్లా ప్రత్యేక అధికారి, దేవాదాయ శాఖ, పర్యావరణ, అటవీ శాస్త్ర సాంకేతిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ తెలిపారు. మార్చి 6 వ తేదీ నుంచి జూన్ 12 వ తేదీ వరకు 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లాలో ..ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కింద 10 అంశాలతో వివిధ శాఖల ఆధ్వర్యంలో చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు అమలు, భవిష్యత్తు ప్రణాళికల రూపకల్పనపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం నిర్వహించిన సమీక్ష సమావేశానికి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జిల్లా ప్రత్యేక అధికారి, దేవాదాయ శాఖ , పర్యావరణ, అటవీ శాస్త్ర మరియు సాంకేతిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ హాజరుకాగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పుష్పగుచ్ఛం అందజేసి.. స్వాగతం పలికారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధి పనులు ప్రజలకు చేరవేయడ భవిష్యత్తు ప్రణాళికలు రూపొందించడమే లక్ష్యంగా మార్చి 6 వ తేదీ నుంచి జూన్ 12 వ తేదీ వరకు జిల్లాలో చేసిన అభివృద్ధి పనులు, అమలు చేసిన సంక్షేమ పథకాలు, వివిధ ఫైళ్ల పరిష్కారం, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విజయవంతంపై జిల్లా యంత్రాంగం రూపొందించిన పీపీటీ ప్రదర్శనను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి ప్రిన్సిపల్ సెక్రటరీ పరిశీలించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జిల్లా ప్రత్యేక అధికారి, సాంకేతిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ మాట్లాడుతూ ప్రతి శాఖ భవిష్యత్ కార్యాచరణను స్పష్టంగా నిర్దేశించుకుని, 99 రోజుల కార్యక్రమం ద్వారా సాధించిన విజయాలను డాక్యుమెంటరీ రూపొందించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు విజయవంతంగా అమలు చేయడం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పురోగతి, డీ అడిక్షన్ కౌన్సెలింగ్ కేంద్రం, రోడ్డు భద్రతలో భాగంగా సీపీఆర్ శిక్షణ, అవగాహన కార్యక్రమాలు, ఆరోగ్య సంరక్షణ, ఇతర పనుల్లో పురోగతిపై జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ను ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ అభినందించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఆర్ఓ జయశ్రీ, సీపీఓ శ్రీనివాసాచారి, జడ్పీ సీఈవో వెంకట మాధవ రావు, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా పశువైద్య అధికారి రవీందర్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఆయా మండలాల ఎంపీడీఓలు తదితరులు పాల్గొన్నారు.



నాణ్యమైన విద్యలో రాష్ట్రంలోనే
పెద్దపల్లి నెంబర్ వన్..

ఇదే స్ఫూర్తిని కొనసాగించాలికలెక్టర్ కోయ శ్రీ హర్ష
విద్యార్థుల సమగ్ర అభివృద్ధి, అభ్యసన ఫలితాల మెరుగుదలకు ఉపాధ్యాయులు కృషి చేయాలి
వెంకట పద్మ ఫంక్షన్ హాల్‌లో 14 మండలాల ఉపాధ్యాయులతో జిల్లా స్థాయి సమీక్షా సమావేశం

పెద్దపల్లి, ప్రభాతవార్త: అభ్యసన ఫలితాల పనితీరు గ్రేడింగ్ సూచికలు, లెర్నింగ్ మేనేజ్‌మెంట్, సమర్థవంతమైన తరగతి గది బోధనపై ప్రత్యేక దృష్టి సారించి, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఉపాధ్యాయులంతా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పిలుపునిచ్చారు. శనివారం పెద్దపల్లిలోని వెంకట పద్మ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయుల జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. నాణ్యమైన విద్యను అందించడంలో పెద్దపల్లి జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలవడం అభినందనీయమని, ఇదే స్ఫూర్తితో విద్యార్థుల విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులు స్వతంత్రంగా చదవడం, మాట్లాడడం మరియు నేర్చుకున్న అంశాలను సృజనాత్మకంగా వ్యక్తపరిచేలా వారిని తీర్చిదిద్దాలని కోరారు. ప్రతి పాఠశాలలో వార్షిక విద్యా ప్రణాళిక, పాఠశాల అభివృద్ధి ప్రణాళిక, పాఠ్య ప్రణాళికలను తప్పనిసరిగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక రెమెడియల్ బోధన అందించాలని స్పష్టం చేశారు. డిజిటల్ వనరులు, ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని తరగతి గదుల్లో సమర్థవంతంగా వినియోగించుకోవాలని చెప్పారు. విద్యార్థుల విద్యా ప్రగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, ఆ సమాచారాన్ని ఆఫ్‌లైన్ మరియు ఆన్‌లైన్‌లో క్రమం తప్పకుండా నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. విద్యాశాఖ మార్గదర్శకాల ప్రకారం ఉపాధ్యాయుల బోధనా ప్రక్రియను మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అకాడమిక్ ప్యానల్ తనిఖీ బృంద సభ్యులను కలెక్టర్ పరిచయం చేయగా, హాజరైన ఉపాధ్యాయులకు అకాడమిక్ ప్లానింగ్ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈ సమీక్షా సమావేశానికి జిల్లా వ్యాప్తంగా 14 మండలాల నుండి సుమారు 1000 మంది ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో నరేందర్, జిల్లా విద్యా శాఖ ఏఎంఓ డాక్టర్ పి.ఎం. షేక్, సెక్టోరల్ అధికారులు మల్లేశ్, జిసిడిఓ కవిత, అలోకిట్, ఆర్పీ సమీర్, ఇతర విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.



బొగ్గు మాయం ప్రచారం రాజకీయ కుట్రే

టార్గెట్ కోసం అదనపు నిల్వలు చూపారే తప్ప బొగ్గు మాయం కాలేదు

31 డిమాండ్లు పరిష్కరించకుంటే సమ్మె తప్పదు..

మెడికల్ బోర్డు నిలిచింది ప్రభుత్వ వైఫల్యమేనని విమర్శ

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణిలో బొగ్గు మాయమైందంటూ జరుగుతున్న ప్రచారం పూర్తిగా రాజకీయ దురుద్దేశంతో సాగుతోందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) తీవ్రంగా ఖండించింది. ఉత్పత్తి లక్ష్యాలను చేరుకునేందుకు అధికారులు అదనపు బొగ్గును నిల్వల్లో చూపించడం జరిగి ఉండొచ్చని, అయితే దానిని "బొగ్గు మాయం"గా ప్రచారం చేయడం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని యూనియన్ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ స్పష్టం చేశారు.శనివారం గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, సింగరేణి పరువు ప్రతిష్ఠలను దెబ్బతీసేలా రాజకీయ పార్టీలు వ్యవహరించడం బాధాకరమన్నారు. గతంలో బీఆర్ఎస్ పాలనలో 75 లక్షల టన్నుల బొగ్గు మాయమైందని కాంగ్రెస్ నాయకులే ఆరోపించారని, ఇప్పుడు అదే అంశంపై రాజకీయాలు చేయడం విడ్డూరమని వ్యాఖ్యానించారు.కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జూన్ 8న యాజమాన్యానికి 31 డిమాండ్లతో సమ్మె నోటీసు ఇచ్చామని తెలిపారు. జూన్ 25న హైదరాబాద్‌లో ఆర్ఎల్‌సీ సమక్షంలో జరిగిన చర్చల్లో జూలై 10లోపు యూనియన్‌తో సమావేశమై నిర్ణయం తీసుకోవాలని యాజమాన్యానికి సూచించినట్లు వెల్లడించారు. డిమాండ్ల పరిష్కారంలో జాప్యం కొనసాగితే అన్ని కార్మిక సంఘాలతో కలిసి సమ్మెకు వెళ్లడం అనివార్యమవుతుందని హెచ్చరించారు.సింగరేణిలో మెడికల్ బోర్డు నిలిచిపోవడానికి యాజమాన్యం కాదని, రాష్ట్ర ప్రభుత్వ నిరక్ష్యమే కారణమని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంస్థలో రాజకీయ జోక్యం పెరిగిందని విమర్శించారు.12వ వేజ్ బోర్డు అమలు, కొత్త బొగ్గు గనుల ఏర్పాటు కోసం అన్ని కార్మిక సంఘాలను ఏకం చేసి ఉద్యమిస్తామని ప్రకటించారు. 2014 నుంచి సింగరేణికి రావాల్సిన సీఎస్ఆర్, డీఎంఎఫ్‌టీ నిధులు ఇతర ప్రాంతాలకు మళ్లుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలోనే సింగరేణికి చెందిన బొగ్గు బ్లాకులు కోల్పోయాయని ఆరోపిస్తూ, పారదర్శకత విషయంలో ఏఐటియుసి ఎప్పుడూ రాజీ పడదని స్పష్టం చేశారు.విలేకరుల సమావేశంలో మడ్డి ఎల్లగౌడ్, వై.వి.రావు, కే.వీరభద్రం, కే.స్వామి, రాజరత్నం, రాంచందర్, గౌతమ్ గోవర్ధన్, రంగు శ్రీను, గంధం సాంబశివరావు, టి.రమేష్‌కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.

నష్టపరిహారం చెల్లిస్తేనే భూములు ఇస్తాం

దర్యాపూర్ గ్రామసభలో అధికారులకు తేల్చిచెప్పిన రైతులు

ముత్తారం, ప్రభాతవార్త:

నష్టపరిహారం చెల్లిస్తేనే ఇండస్ట్రియల్ పార్క్ కోసం భూములు ఇస్తామని దర్యాపూర్ గ్రామానికి చెందిన బాధిత రైతులు అధికారులకు తేల్చిచెప్పారు. శనివారం ముత్తారం మండలంలోని దర్యాపూర్ గ్రామ శివారులో సర్వే నెంబర్ 140, 141, 144, 145, 149 లో భూములు కోల్పోతున్న రైతులతో గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ రాపెల్లి రాజయ్య అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఈ సభకు తహశీల్దార్ మధుసూదన్ రెడ్డి హాజరై సర్వేకు సహకరించాలని కోరారు. దీనిపై రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ మూడుతరాలుగా జీవనాధారంగా ఉన్న భూములను తమ అంగీకారం లేకుండా, ధర నిర్ణయించకుండా తీసుకుంటే తమకు దిక్కెవరని ప్రశ్నించారు. గతంలో చేపట్టిన ప్రాజెక్టుల్లో పరిహారం సరిగా రాలేదని, ఈ సారి ఎకరాకు ఎంత ఇస్తారో లిఖితపూర్వకంగా స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీనిపై తహశీల్దార్ స్పందిస్తూ ఇండస్ట్రియల్ పార్క్ వల్ల ఎవరికీ నష్టం జరగనివ్వమని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం మార్కెట్ ధర కంటే ఎక్కువ పరిహారం ఇస్తామని హామీ ఇచ్చారు. కలెక్టర్ ఆధ్వర్యంలో ధరల



కమిటీ వేసి రైతుల సమక్షంలోనే రేటు నిర్ణయిస్తామని, ఖాతాల్లో డబ్బులు జమయ్యాకే భూమి తీసుకుంటామన్నారు. ఇండస్ట్రియల్ పార్క్ వల్ల స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని, గ్రామం ఎంతో అభివృద్ధి చెందుతుందని వివరించారు. సోమవారం నుంచి ప్రారంభం కానున్న సర్వేకు రైతులు పాసుపుస్తకాలు, ఆధార్ జిరాక్స్‌లతో సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ రవికుమార్, రామగిరి ఎస్ ఐ శ్రీనివాస్, నూనె కుమార్, బి ఆర్ ఎస్ నాయకులు తాత బాలయ్య, రామగాళ్ల మధుకర్, రైతులు కందుకూరి రాజేశం, చంద రవి, సల్ల సతీష్, కిష్టాయ్య తదితరులు పాల్గొన్నారు.

వాహనాలపై ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక డ్రైవ్

115 వాహనాలు సీజ్

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

నగరంలో ట్రాఫిక్ నిబంధనల అమలు, నేరాల నియంత్రణ, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. శనివారం వన్‌టౌన్ కార్నర్ వద్ద చేపట్టిన ప్రత్యేక డ్రైవ్‌లో నిబంధనలకు విరుద్ధమైన నంబర్ ప్లేట్లు, తప్పుగా అమర్చిన నంబర్ ప్లేట్లు, అలాగే నంబర్ ప్లేట్లు లేని వాహనాలపై విస్తృతంగా తనిఖీలు చేపట్టారు.ట్రాఫిక్ ఏసీపీ యాదగిరిస్వామి ఆధ్వర్యంలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు సంజీవ్, అంజయ్య తమ సిబ్బందితో కలిసి నిర్వహించిన ఈ ప్రత్యేక డ్రైవ్‌లో మొత్తం 115 వాహనాలను సీజ్ చేశారు. మోటారు వాహనాల చట్టం ప్రకారం సంబంధిత నిబంధనల మేరకు జరిమానాలు విధించడంతో పాటు, వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించి కౌన్సెలింగ్



నిర్వహించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ యాదగిరిస్వామి మాట్లాడుతూ, ప్రతి వాహనానికి ప్రభుత్వం నిర్దేశించిన విధంగా స్పష్టంగా కనిపించే హైసెక్యూరిటీ రిజిస్ట్రేషన్ నంబర్ ప్లేట్ ఉండాలని తెలిపారు. నంబర్ ప్లేట్లను మార్చడం, స్టిక్కర్లు లేదా ఇతర డిజైన్లతో నంబర్లు కనిపించకుండా చేయడం, నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని హెచ్చరిం చారు.ఇలాంటి నిబంధనల ఉల్లం ఘనలపై ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.ఈ ప్రత్యేక డ్రైవ్‌లో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు సంజీవ్, అంజయ్యతో పాటు ట్రాఫిక్ ఎస్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

సీనియర్ సిటిజెన్స్ కమిషన్ ఏర్పాటు చేయాలి

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త:సీనియర్ సిటిజెన్స్ కమిషన్ ఏర్పాటు చేయాలని జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వంను డిమాండ్ చేశారు. ప్రపంచ వయోధి కులపై వేధింపుల నివారణకు అవగాహన పక్షోత్సవాల సందర్భంగా కార్యాలయంలో శనివారం డిమాండ్స్ దినం నిర్వహించారు. ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ సీనియర్ సిటిజెన్స్ కోసం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసి మా టాస్కా రాష్ట్ర అధ్యక్షులు పి. నర్సింహా రావు నే చైర్మన్ గా నియమించినట్ల యితేనే సీనియర్ సిటిజెన్ల హక్కులు పరిరక్షణతో పాటు

నేరాలు-దారుణాలు

సారాయి విక్రేతలకు ముత్తారం తహశీల్దార్ ఎదుట బైండోవర్

నాటు సారాయి తయారీ, విక్రయాలపై నిరంతరం నిఘా

మంథని ఎక్సైజ్ ఎస్సై సాయికుమార్

ముత్తారం, ప్రభాతవార్త:



గతంలో నాటు సారాయి అమ్ముతూ పట్టుబడిన ఐదుగురు వ్యక్తులను శనివారం ముత్తారం మండల తహశీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు మంథని ఎక్సైజ్ ఎస్సై సాయికుమార్ తెలిపారు. ముత్తారం మండలంలోని అడవిశ్రీరాంపూర్, ఓడేడు, సర్వారం, ఖమ్మంపల్లి, పోతారం గ్రామాలలో గతంలో నాటు సారాయి విక్రయిస్తూ పట్టుబడిన ఐదుగురిని శనివారం ముత్తారం తహశీల్దార్ మధుసూదన్ రెడ్డి ఎదుట బైండోవర్ చేశారు. ఒక సంవత్సర కాలానికి ఒక లక్ష రూపాయల చొప్పున జమానత్‌తో బైండోవర్ చేయడం జరిగిందని ఎక్సైజ్ ఎస్సై సాయికుమార్ వివరించారు. ఈ ఏడాది కాలంలో ఎలాంటి అక్రమ సారా విక్రయాలకు పాల్పడినా చట్టప్రకారం కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. గ్రామీణ ప్రాంతాల్లో నాటు సారాయి తయారీ, విక్రయాలపై నిరంతరం నిఘా ఉంచుతామని, సమాచారం తెలిస్తే అందించాలని, విక్రేతలపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ ఎస్సై సంతోష్, సిబ్బంది భగవాన్ నాయక్, సునీల్, రవి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇరువురి యువకుల మృతి

మరొక్క యువకుని పరిస్థితి విషమం

శోకసముద్రంలో కుటుంబీకులు, స్నేహితులు, ప్రజలు

దారి పొడవునా కన్నీటి వీడ్కోలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:





అతివేగం రెండు కుటుంబాల్లో విషా దాన్ని నింపింది. కారు చెట్టుకు ఢీకొన్న సంఘ టనలో గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన ఇరువురు యు వకులు మృత్యువాతకు గురయ్యారు. హృదయ విషాద సంఘటన శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. మండల కేంద్రానికి చెందిన కోట అనిల్ (24), బంగ్ల అన్వేష్ గౌడ్ (25), దుంపల వికాస్ అనే యువకులు కారులో కామారెడ్డికి వెళ్లి తిరిగి మండల కేంద్రానికి వస్తుండగా కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం కాకుల గుట్ట తండా శివారులో కారు అతివేగంతో చెట్టుకు ఢీకొట్టింది. అనిల్ అక్కడికక్కడే మృతిచెందగా తీవ్ర గాయాలతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న అన్వేష్ గౌడ్, వికాస్ లను చికిత్స నిమిత్తం మొదట కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి, ఆ తదుపరి హైదరాబాద్ యశోద ఆసుపత్రికి తరలించారు. అన్వేష్ గౌడ్ చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున మృతిచెందగా, తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్న వికాస్ పరిస్థితి విషమంగా ఉంది. అతివేగమే మృతికి గల కారణంగా సంఘటన స్థల తీవ్రతను బట్టి తెలుస్తుంది. అతివేగంతో కారు చెట్టును ఢీ కొట్టి కారు నుజ్జు నుజ్జు కాగా అందులోని వారిని తీయడానికి గ్యాస్ కట్టర్లు, గునపాలు ఉపయోగించ వలసిన పరిస్థితి ఏర్పడింది. ప్రమాదంలో ఇరువురు యువకుల మృతి, మరొక్క యువకుని పరిస్థితి విషమంతో ఆ కుటుంబీకుల రోదనలు మిన్నంటాయి. అనిల్, అన్వేష్ గౌడ్ కుటుంబాలకు ఒక్కడే కుమారుడై తల్లిదండ్రుల బాగోగులు చూసుకునే సమయంలో మృత్యువు కబళించడం కుటుంబీకులు స్నేహితులు, ప్రజలు కన్నీటి పర్యంతమయ్యారు. దారి పొడవునా బారులు తీరి ఆ యువకులకు కన్నీటి వీడ్కోలు పలికారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణ ప్రజల భద్రత దృష్ట్యా కోరుట్లలో ప్రత్యేకంగా ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కలిసి వినతిపత్రం అందజేశారు. అగ్ని ప్రమాదాలు, ఇతర అత్యవసర ఘటనల సమయంలో ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించేందుకు కోరుట్లలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు అత్యంత అవసరమని తెలిపారు. ప్రజల భద్రత, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కోరుట్లలో త్వరితగతిన ఫైర్ స్టేషన్ మంజూరు చేయాలని మంత్రిని కోరారు.

శరవేగంగా రాజన్న ఆలయ విస్తరణ పనులు



వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం విస్తరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ, బద్ధి పోచమ్మ ఆలయ విస్తరణ పనులను శనివారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, దేవాదాయ శాఖ, పర్యావరణ, అటవీ శాస్త్ర, సాంకేతిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిపై అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఇప్పటి వరకు 35శాతం పనులు పూర్తయ్యాయని తెలిపారు. శృంగేరి పీఠాధిపతి సూచనలు, ఆగమ శాస్త్రం ప్రకారం భక్తుల మనోభావాలకు అనుగుణంగా ముందుకు వెళ్తున్నామని వెల్లడించారు. ఆలయ విస్తరణ పనులు వేగంగా జరుగుతున్నాయని, ఆలయ విస్తరణ అభివృద్ధిలో భాగంగా ఒక్కో పనికి ఒక్కో గడువు పెట్టుకొని ముందుకు పోతున్నామని, సిఎం రేవంత్ రెడ్డి, మంత్రుల సహకారంతో, శృంగేరి పీఠం వారి సూచనలకు అనుగుణంగా ముందుకు పోతున్నామన్నారు. ప్రస్తుతం అనిమిటి మండపంలో భాగంగా అద్దాల మండలం, బ్రాహ్మణ సత్రం, నిత్య అన్నదాన సత్రం, ఇతర పనులు వేగంగా జరుగుతున్నాయని, మరో 1000 సంవత్సరాలపాటు ఉండేలా





రాజన్న ఆలయ అభివృద్ధి చేస్తున్నామని, త్వరలోనే పనులు పూర్తి చేసి, భక్తులకు మెరుగైన దర్శనం కల్పిస్తామని తెలిపారు. 47 కోట్లతో రోడ్డు విస్తరణ, ఆరు కోట్లతో బ్రిడ్జీ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయన్నారు. రాజన్న ఆలయ అభివృద్ధితోపాటు 20 కోట్లతో బద్ధి పోచమ్మ దేవాలయాన్ని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. నాంపల్లి గుట్టను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని, అందులో భాగంగానే ఇప్పటికే నాంపల్లి ఎయిర్ ఫోర్స్ విమానం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సెక్రటరీ శైలజ రామయ్యర్ మాట్లాడుతూ వచ్చే ఏడాది ఆలయ విస్తరణ పనులు పూర్తి చేసి, భక్తులకు స్వామివారి దర్శనం కలిగేలా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, విప్ సూచనలతో అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. మరిన్ని అభివృద్ధి పనులకు అంఛనాలు రూపొందించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం భక్తులకు భీమేశ్వర ఆలయంలో ఆర్జిత సేవలు దర్శనాలు కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, ఆలయ ఈఒ రమాదేవి, ఆర్డీఒ కెఎస్‌బి కుమారి, డీఎస్పీ శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ లోకేష్, తహశీల్దార్ జయంతి తదితరులున్నారు.

ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

మేడిపల్లి, ప్రభాతవార్త :

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్.ఐ.ఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించి అర్హులైన ప్రతి ఓటరికి అవకాశం కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్ లత అధికారులను ఆదేశించారు. శనివారం మండలంలో బీఎల్‌వోలు ఇంటింటికి వెళ్లి ఎస్ఐఆర్ ఫారాలను పంపిణీ చేస్తున్న విధానాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. బీఎల్‌వోలు ఓటర్లకు ఫారాల పంపిణీ, వివరాల నమోదు, అవగాహన కల్పన తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి అర్హులైన ఓటర్లకు ఫారాలను అందజేయాలని, ఓటర్ల సందేహాలను నివృత్తి చేస్తూ ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తిఅవగాహనకల్పించాలని సూచించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిబంధనల ప్రకారం పని చేయాలని అన్నారు.ఓటర్ల నుంచి అందిన ఫారాలను నిర్ణీత గడువులోగా స్వీకరించి, వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు కూడా ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొని సరైన సమాచారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మునిందర్ సంబంధిత సిబ్బంది, బీఎల్‌వో లు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన జువ్వాడి



కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల పట్టణ 4వ వార్డు కౌన్సిలర్ తెడ్డు శ్రీజ విజయ్ తండ్రి, తెడ్డు విజయ్ నివాసానికి వెళ్లి విజయ్ను, సోహెల్ తండ్రి, స్థానిక 32 వార్డుకు చెందిన మచ్చ రమేష్ ల స్వగృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు పరామర్శించారు. ఆయన కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్, కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కొంతం రాజం, కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పేరుమాండ్ల సత్యనారాయణ, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎంఏ నయీమ్, నాయకులు జిందం లక్ష్మీనారాయణ, ఆడేపు మధు, సైదు గంగాధర్, నక్క నర్సయ్య, బద్దం గౌతంరెడ్డి, శ్రీహరి, చిన్నరాజం, ఇంద్రాల అశోక్ తదితరులు పాల్గొన్నారు

ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం..

.కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల పట్టణ 23వ వార్డులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల మంజూరు చేసిన ఇందిరమ్మ ఇంటి గృహ నిర్మాణాన్ని పూర్తి చేసుకుని శనివారం గృహప్రవేశ చేసుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ నిర్మాణ యజమానులకు నూతన వస్త్రాలు అందజేశారు. శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడు పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు అందులో భాగంగానే గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆమె మేరకు అర్హులైన పేద మధ్యతరగతి ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇంటి ప్రొసీడింగ్ పత్రాలు అందజేయడం జరిగిందని ఇందిరమ్మ ఇంటి ప్రొసీడింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరూ కూడా ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టుకోవాలని, ఇంటి నిర్మాణం ఏ విధంగా జరిగితే ఆ విధంగా ఆ ఇంటి యజమాని ఖాతాలో డబ్బులు జమవుతాయన్నారు. ప్రొసీడింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, కౌన్సిలర్ రేంజర్ల కళ్యాణి, నాయకులు పుప్పాల ఉమాదేవి ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు, ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ యజమానులు తదితరులు పాల్గొన్నారు.



"భజగోవిందం" ప్రవచన సమాపనోత్సవం



కోరుట్ల, ప్రభాతవార్త :

పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, జవహర్ రోడ్, కోరుట్లలో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించిన 86వ జ్ఞాన యజ్ఞ సమాపనోత్సవం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా గీతా సత్సంగ్ వ్యవస్థాపకులు శ్రీ చీలమంతుల ఛత్రపతి భజగోవిందం పై చేసిన ప్రవచనం ప్రతి ఒక్కరి మనసును హత్తుకుంది. ఆయన మాటల్లో భక్తి, జ్ఞానం, వైరాగ్యం కలగలిపిన ఆధ్యాత్మిక సందేశం వినిన ప్రతి భక్తుని హృదయంలో లోతైన ముద్ర వేసింది. జీవిత సత్యాలను సులభంగా అర్థమయ్యే విధంగా వివరించిన ఆయన ఉపన్యాసం అందరినీ ఆలోచనలో ముంచెత్తింది. కార్యక్రమంలో భాగంగా గీతా సత్సంగ్ కార్యదర్శి వనతడపుల పవన్ కోడలు అమృత హరీశ్ ఇటీవల నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్స్, గుహవాటి లో పీహెచ్డీ రీసెర్చ్ పూర్తి చేసి డాక్టరేట్ పొంది పలు అవార్డులు పొందిన సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గీత సత్సంగ్ అధ్యక్షులు బచ్చు శ్రీనివాస్, సనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్షులు శ్రీ మంచాల జగన్, సత్సంగ్ ముఖ్యులు వనతడపుల పవన్, ఎక్కల్దేవి శ్రీనివాస్, ద్యావనపల్లి సత్యనారాయణ, మేడి లక్ష్మీకాంత్ గుప్తా, గుండేటి బ్రుగు మహర్షి, జిల్ల శ్రీనివాస్, మంచాల జనార్దన్, అందె జనార్దన్ , యాంసాని ప్రసాద్, జిల్లా రాజశేఖర్, చెట్పల్లి శంకర్, వెంకటరెడ్డి గంగాధర్,ఎల్మీ బుచ్చన్న, శంకర్, బిల్ల రాజగంగారామ్, సత్సంగ్ సభ్యులు, మహిళలు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

వీధి కుక్కల పట్టివేత

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత, మున్సిపల్ కమిషనర్ వి. రాఘవేంద్ర ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలో పలువార్డులలో వీధి కుక్కలను పట్టుకున్నారు. పట్టుబడిన ఎనిమల్ కేర్ సెంటర్ కు తరలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, బాలే అశోక్, సానిటరీ జవాన్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



కోరుట్ల మండలంలోని ధర్మారం గ్రామ మండల పరిషత్ ఉన్నత ప్రాథమిక పాఠశాలలో శనివారం ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు, ఇతర విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. గత మూడు సంవత్సరాలుగా నిరంతరంగా పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని అందిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ట్రస్ట్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దొడ రంజిత్ రెడ్డి ప్రధానోపాధ్యాయులు రమేష్ , ఉపాధ్యాయులు, ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి

జిల్లా కలెక్టర్ కె.హరిత

కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 27, ప్రభాతవార్త :

వర్షాకాలంలో అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్న నేపథ్యంలో ఆసుపత్రిలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి వార్డులు, మందుల నిల్వలు, హాజరు పట్టిక, పరిసరాలను పరిశీలించి రోగులకు అందుతున్న సౌకర్యాలు, చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా కృషి చేస్తుందని, ఈ క్రమంలో ఆసుపత్రికి వచ్చే రోగులకు సరైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. వర్షాకాలంలో వ్యాధులు దారిచెరకుండా ఉండటానికి ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటిస్తూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఆసుపత్రిలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, నీటి నిల్వలు



లేకుండా, చెత్త పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు తొలగించేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. హాజరు పట్టిక పరిశీలించి గైర్హాజరు అయిన వైద్యులు, ఆసుపత్రి పర్యవేక్షకులు విధులకు రానందున ఉన్నతాధికారులకు చర్యల నిమిత్తం సిఫారసుతో పాటు షోకాజ్ నోటీసులు జారీ చేసి తగు చర్యలు తీసుకునే విధంగా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ పకడ్బందీగా అమలు చేయాలి

కలెక్టర్ కుమార్ దీపక్

నస్పూర్, జూన్ 27, ప్రభాతవార్త



ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల 37, 51, 40 డివిజన్ లలో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియను మండల తహసిల్దార్ రఫతుల్లా, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఓటర్లకు అందిస్తున్న ఎన్యుమరేషన్ ఫారాల ప్రక్రియను సమర్థవంతంగా చేపట్టాలని తెలిపారు. జూలై 24వ తేదీ వరకు నిర్వహించే సమగ్ర సవరణ ఇంటింటి కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించాలని, ఈ క్రమంలో బూత్ స్థాయి అధికారులు ఓటర్ల వద్దకు వెళ్లిన సమయంలో ఎన్యుమరేషన్ ఫారం అందించినప్పుడు బి ఎల్ ఓ యాప్ లో మార్క్ చేయాలని తెలిపారు. సదరు ఓటరు ఎన్యుమరేషన్ ఫారం నింపిన తరువాత తిరిగి సేకరించి యాప్ లో వివరాలు నమోదు చేయాలని తెలిపారు. మరణించిన వారు, గ్రామం వదిలి వెళ్ళిన వారు, 2 అంతకు మించి ఎపిక్ కార్డులు కలిగి ఉండడం అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఒకరికి ఒక ఓటరు గుర్తింపు కార్డు మాత్రమే ఉండేలా స్పష్టమైన జాబితా రూపొందించాలని తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారాలు నింపిన తరువాత తిరిగి సేకరించి బి ఎల్ ఓ యాప్ లో ఎలాంటి పొరపాట్లు లేకుండా వివరాలు స్పష్టంగా నమోదు చేయాలని, ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా ప్రక్రియను నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

జీఎంను కలిసిన ఆర్‌జీ2 ఐఎన్‌టీయూసీ నూతన వైస్ ప్రెసిడెంట్

గోదావరిఖని, ప్రభాతవార్త:

ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ జనక ప్రసాద్ ఆదేశాల మేరకు ఆర్‌జీ2 ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్‌గా నియమితులైన కొత్త సత్యనారాయణ రెడ్డిని శనివారం సంబంధిత జనరల్ మేనేజర్ (జీఎం)కు మర్యాదపూర్వకంగా పరిచయం చేశారు.ఈ పరిచయ కార్యక్రమానికి ఐఎన్‌టీయూసీ సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి, సెంట్రల్ జనరల్ సెక్రటరీ ఎం.డి. అక్రమ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జీఎంను శాలువాతో ఘనంగా సన్మానించి, కొత్త సత్యనారాయణ రెడ్డిని అధికారికంగా పరిచయం చేశారు. కార్మికుల సంక్షేమం, సంస్థ అభివృద్ధికి పరస్పర సహకారంతో పనిచేయాలని నాయకులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ సెంట్రల్ జాయింట్ జనరల్ సెక్రటరీ దశరథం గౌడ్,



డిప్యూటీ జనరల్ సెక్రటరీ అయిరెడ్డి సంపత్ రెడ్డి, బ్రాంచ్ నాయకులు ఆకుల రాజయ్య, తోకల సమ్మయ్య, చిలుముల అవినాష్, పిట్ సెక్రటరీ భూమయ్య, నాయకులు సురేష్, శ్రీనివాస్, సందీప్తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఈసారూ.. మా కొద్దు

సర్టిపికెట్ల జారీలో ఇబ్బందులకు గురిచేస్తున్న వైనం

అందోళన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

జీపీవోపై తహసీల్దార్‌కు గ్రామస్తుల ఫిర్యాదు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త: ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ ప్రజాసమస్యలు పరిష్కారంచడంలో కీలక వ్యక్తిగా ఉండాల్సిన అధికారి ప్రజలకు గుదిబండగా మారారు. నిత్యం ఆయా అవసరాలపై సదరు అధికారి వద్దకు వెళ్తున్న ప్రజలకు ఇబ్బందులకు గురిచేస్తున్నాడు. ఆ అధికారి వ్యవహారంపై విసుగు చెందిన గ్రామస్తులు ఈసారూ మాకోద్దంటూ జీపీవోపై తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసిన వైనం కోనరావుపేట మండలంలోని నిజామాబాద్ గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామపంచాయతీ అధికారి(జీపీవో)గా విధులు నిర్వర్తిస్తున్న సిలివేరి ప్రవీణ్ తీరుపై గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులు ఉన్నత చదువుల కోసం, నిరుద్యోగులు ఉద్యోగ అవకాశల కోసం కావాల్సిన సర్టిఫికెట్లపై జీపీవో వద్దకు వెళితే అనవసరపు ప్రశ్నలు వేస్తూ ఇబ్బందులకు



గురిచేస్తున్నారు. అదే విధంగా రైతులు, మహిళలు సైతం గ్రామ రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం వెళ్లిన్నప్పటికీ ఇదే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఏదైనా అవసరం ఉండి వెళ్లితే పనిచేసి పెట్టాలని వేడుకున్నప్పటికీ స్పందించక పోవడంతో గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని స్పంప్రదించి వారితో మొరపెట్టుకున్నప్పటికీ వారి ఆదేశాలను సైతం ప్రక్కన పెట్టి నియంతల వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జీపీవోగా విధులు చేరినప్పటి నుండి ప్రజల సమస్యలు పరిష్కారంచడం అటు ఉంచితే ఇబ్బందులకు గురిచేయడమే తన విధిగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈ జీపీవో మాకొద్దంటూ గ్రామస్తులు శనివారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వరలక్ష్మిని కలిసి ఫిర్యాదు చేశారు. వెంటనే ఇబ్బందులకు గురిచేస్తున్న ఈ అధికారిని బదిలీ చేయాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున అందోళన కార్యక్రమాలు చేపడతామని తహసీల్దార్ గ్రామస్తులు విన్నవించుకున్నారు. ఈవిషయంపై తహసీల్దార్ సానూకూలంగా స్పందించి విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు.

మహిళ ప్రాణాలను కాపాడిన
డ్రైవర్, కండక్టర్‌కు ఘన సన్మానం

ఓదెల,ప్రభాతవార్త:



ఓదెల మండలం ఆపదలో ఉన్న మహిళకు సకాలంలో స్పందించి ప్రాణాలు కాపాడిన ఆర్టీసీ డ్రైవర్ రాజు, కండక్టర్ సుమన్‌లను పెద్దపల్లి మార్కెట్ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్, ఓదెల మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు శుక్రవారం మద్దికుంట గ్రామానికి చెందిన తాండ్ర నిరోషా బస్సులో ఓదెలకు ప్రయాణిస్తుండగా అకస్మాత్తుగా ఛాతిలో నొప్పితో అస్వస్థతకు గురయ్యారు వెంటనే డ్రైవర్ రాజు, కండక్టర్ సుమన్ అప్రమత్తమై బస్సును ఓదెల 108 అంబులెన్స్ పాయింట్‌కు తీసుకెళ్లి వైద్య సిబ్బందికి సమాచారం అందించి, బాధితురాలిని అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించేలా చర్యలు చేపట్టారు. వారి సమయస్ఫూర్తి వల్ల మహిళకు సకాలంలో వైద్యం అందింది ప్రాణాపాయ స్థితి నుండి కాపాడారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజల ప్రాణాలను కాపాడటంలో మానవత్వంతో వ్యవహరించిన డ్రైవర్, కండక్టర్ సేవలు అభినందనీయమని కొనియాడారు. విధి నిర్వహణతో పాటు మానవత్వాన్ని చాటిన ఆర్టీసీ సిబ్బంది అందరికీ ఆదర్శంగా నిలిచారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఓదెల మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, కేజీబీవీ ఎస్ఓ జ్యోతి,వర్ష నాయక్, రాంనేని శ్రీనివాస్, స్థానిక నాయకులు, ప్రయాణికులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

జీఎంను కలిసిన ఆర్‌జీ2 ఐఎన్‌టీయూసీ నూతన వైస్ ప్రెసిడెంట్

గోదావరిఖని, ప్రభాతవార్త:



ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ జనక ప్రసాద్ ఆదేశాల మేరకు ఆర్‌జీ2 ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్‌గా నియమితులైన కొత్త సత్యనారాయణ రెడ్డిని శనివారం సంబంధిత జనరల్ మేనేజర్ (జీఎం)కు మర్యాదపూర్వకంగా పరిచయం చేశారు.ఈ పరిచయ కార్యక్రమానికి ఐఎన్‌టీయూసీ సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి, సెంట్రల్ జనరల్ సెక్రటరీ ఎం.డి. అక్రమ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జీఎంను శాలువాతో ఘనంగా సన్మానించి, కొత్త సత్యనారాయణ రెడ్డిని అధికారికంగా పరిచయం చేశారు. కార్మికుల సంక్షేమం, సంస్థ అభివృద్ధికి పరస్పర సహకారంతో పనిచేయాలని నాయకులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ సెంట్రల్ జాయింట్ జనరల్ సెక్రటరీ దశరథం గౌడ్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ అయిరెడ్డి సంపత్ రెడ్డి, బ్రాంచ్ నాయకులు ఆకుల రాజయ్య, తోకల సమ్మయ్య, చిలుముల అవినాష్, పిట్ సెక్రటరీ భూమయ్య, నాయకులు సురేష్, శ్రీనివాస్, సందీప్తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో యువకుడి ఆత్మహత్య

రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండలం పన్నూరు గ్రామపంచాయతీ పరిధిలోని వకీల్‌పల్లి ఫ్లాట్స్‌లో శనివారం విషాదం చోటుచేసుకుంది. స్థానికంగా నివాసం ఉంటున్న మొగిలి సాయి (26) తన ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.స్థానికుల కథనం ప్రకారం, సాయి ఏడు సంవత్సరాల క్రితం గోదావరిఖనికి చెందిన యువతిని ప్రేమ వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. కొంతకాలంగా భార్యాభర్తల మధ్య కుటుంబ కలహాలతో ఆత్మహత్య కు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రామగిరి పోలీసులు తెలిపారు

దేశ పౌరులకు ఓటు హక్కు కల్పించాలి..చొరబాటుదారులకు కాదు

రాజకీయాలకు అతీతంగా సమగ్ర ఓటరు సర్వే జరగాలి

మెట్‌పల్లిలో ఎస్ఐఆర్ సర్వే క్షుణ్ణంగా నిర్వహించాలి

: బీజేపీ పట్టణ అధ్యక్షుడు ధోనికెల నవీన్



మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త: ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగంగా ప్రత్యేక సమగ్ర ఓటరు సర్వే (ఎస్ఐఆర్)ను రాజకీయాలకు అతీతంగా, పారదర్శకంగా నిర్వహించాలని మెట్‌పల్లి బీజేపీ పట్టణ అధ్యక్షుడు ధోనికెల నవీన్ డిమాండ్ చేశారు. శనివారం మెట్‌పల్లి పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన కార్యకర్తలతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ, ఓటరు జాబితాను ప్రక్షాళన చేయడం ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే కీలక ప్రక్రియ అని అన్నారు. దేశ పౌరులకు మాత్రమే ఓటు హక్కు ఉండాలని, అక్రమంగా దేశంలో నివసిస్తూ ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకున్న చొరబాటుదారులను గుర్తించి తొలగించాలని ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని కోరారు. మెట్‌పల్లి పట్టణంలో ఎస్ఐఆర్ సర్వే నిర్వహణలో కొందరు అధికారులు నిరక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను ప్రత్యక్షంగా కలుసుకుని వివరాలు సేకరించాల్సిన అధికారులు, కొందరు ప్రజా ప్రతినిధుల ఇళ్ల వద్ద కూర్చుని తూతూమంత్రంగా సర్వే నిర్వహిస్తున్నారని విమర్శించారు. అర్హత, అవగాహన లేని అధికారులను నియమించడం వల్ల సర్వే నాణ్యత దెబ్బతింటోందని, ఎన్నికల కమిషన్ దీనిపై దృష్టి సారించాలని కోరారు. ఓటరు జాబితాలో చనిపోయిన వారి పేర్లు, ఒకే వ్యక్తికి బహుళ ఓట్లు, ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయిన వారి పేర్లు, అర్హత లేని వ్యక్తుల ఓట్లను గుర్తించి తొలగించాలని ఆయన అన్నారు. ప్రతి బూత్‌లోని ఇళ్లను మ్యాపింగ్ చేసి, పాత ఓటరు జాబితాలతో పోల్చి క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. బీజేపీ బీఎల్ఏ2లు, కార్యకర్తలు బీఎల్ఓలతో కలిసి ఇంటింటికీ వెళ్లి సర్వే ప్రక్రియలో సహకరించాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికలన్నీ ప్రస్తుతం రూపొందిస్తున్న ఓటరు జాబితా ఆధారంగానే జరుగనున్నందున ప్రతి పౌరుడు తన పేరు ఓటరు జాబితాలో సక్రమంగా ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని అన్నారు. ఇది కేవలం ఒక రాజకీయ పార్టీకి సంబంధించిన అంశం కాదని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రతి బాధ్యతగల పౌరుడు పాల్గొనాల్సిన ప్రక్రియ అని పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో జుంగుల అనిల్ గౌడ్, బత్తుల జగదీష్, పాసికంటి శ్రీనివాస్, పారిపెల్లి గంగాధర్, రాంపల్లి రఘుపతి, తోట నరేష్, వాల్గోట్ నరేందర్ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయాలి

-మండల వైద్యాధికారి డా. ఎల్లాల అంజిత్ రెడ్డి.



మెట్‌పల్లి,ప్రభాతవార్త: నేడు జరుగనున్న జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో ఐదు సంవత్సరాలలోపు వయస్సు గల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి,పల్స్ పోలియో కార్యక్రమం విజయ వంతం చేయాలని మండల వైద్యాధికారి డా. ఎల్లాల అంజిత్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..భారతదేశం పోలియో రహిత దేశంగా కొనసాగేందుకు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయడం అత్యంత కీలకమని,గతంలో పోలియో చుక్కలు వేసినా,పూర్తి టీకాలు తీసుకున్నా కూడా ఈప్రత్యేక పల్స్ పోలియో కార్యక్రమంలో మరోసారి పోలియో చుక్కలు వేయించాల్సిన అవసరం ఉందని తెలిపారు. మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రులు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,ఉప ఆరోగ్య కేంద్రాలు,అంగన్‌వాడీ కేంద్రాలు,ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్స్ పోలియో బూత్‌లలో ఉదయం 7 గంటల నుండి సాయంత్రం వరకు పోలియో చుక్కలు ఉచితంగా వేయనున్నట్లు తెలిపారు. మొదటి రోజు బూత్‌లలో చుక్కలు వేయించిన అనంతరం,మిగిలిన రోజుల్లో ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి మిగిలిపోయిన చిన్నారులను గుర్తించి చుక్కలు వేయనున్నట్లు పేర్కొన్నారు.పల్స్ పోలియో కార్యక్రమంలో వైద్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ సిబ్బంది,స్థానిక ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తారని తెలిపారు.తల్లిదండ్రులు తమ ఐదు సంవత్సరాల లోపు పిల్లలను తప్పకుండా సమీప పోలియో బూత్‌కు తీసుకువచ్చి పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డా.ఎల్లాల అంజిత్ రెడ్డి కోరారు.

మెట్ పల్లి లయన్స్ క్లబ్ కు అంతర్జాతీయ అవార్డు రావడం హర్షణీయం

లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారంలో జువ్వాడి





మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త: మెట్ పల్లి లయన్స్ క్లబ్ సేవలకు గుర్తింపుగా అంతర్జాతీయ అవార్డు రావడం హర్షణీయమని రాష్ట్ర వెల్మ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు పేర్కొన్నారు. శుక్రవారం రాత్రిమెట్‌పల్లి లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర వెల్మ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వెల్మల శ్రీనివాసరావు అధ్యక్షుడిగా, బొమ్మల శివ కార్యదర్శిగా, జోగ జగదీశ్వర్ కోశాధికారిగా ప్రమాణ స్వీకారం చేశారు.ముఖ్య అతిథిగా హాజరైన జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ మెట్‌పల్లి లయన్స్ క్లబ్ మూడు మండలాలు, పట్టణంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి, క్యాన్సర్, గుండె సంబంధిత వైద్య శిబిరాలు, డయాబెటిస్ పరీక్షలు వంటి సేవా కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. ఈ సేవలకు గుర్తింపుగా క్లబ్‌కు అంతర్జాతీయ అవార్డు రావడం గర్వకారణమని పేర్కొన్నారు. లయన్స్ క్లబ్‌కు స్థలం కేటాయించాలని కోరిన విషయాన్ని త్వరలోనే పరిశీలిస్తానని హామీ ఇచ్చారు.లయన్ ఎన్. రాజారెడ్డి మాట్లాడుతూ మెట్‌పల్లి లయన్స్ క్లబ్ రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచిందని, 12 ఉచిత కంటి శిబిరాల ద్వారా 350 మందికి కంటి చికిత్సలు అందించామని తెలిపారు. బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి సహకారంతో మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలాల్లో క్యాన్సర్ పరీక్షలు నిర్వహించడం విశేషమన్నారు.నూతన అధ్యక్షుడు వెల్ముల శ్రీనివాసరావు మాట్లాడుతూ సభ్యులు మరోసారి తనపై నమ్మకం ఉంచి అధ్యక్ష బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి క్లబ్ ప్రతిష్ఠను మరింత పెంచేందుకు కృషి చేస్తానన్నారు.అనంతరం నూతన కార్యవర్గ సభ్యులను శాలువాలతో సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో పోహర్ తుకారం, ఇల్లెందుల శ్రీనివాస్, దొంతుల ఆంజనేయులు, పోలీస్ శ్రీనివాస్, మర్రి భాస్కర్‌తో పాటు లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

భూపాలపల్లి, జూన్ 27, ప్రభాత వార్త:

జిల్లా లోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్, ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుల నుండి 202627 విద్యా సంవత్సరానికి గాను జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కోసం ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వశాఖ ఢిల్లీ వారు ఆహ్వానిస్తున్నారని జిల్లా విద్యాశాఖ అధికారి యం.రాజేందర్ తెలిపారు.

మెట్‌పల్లి వార్త



నూతన కమిషనర్, బీజేపీ పట్టణ అధ్యక్షుడికి సన్మానం

మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త:



వంజర సంఘం రాష్ట్ర కార్యదర్శి బొమ్మల శంకర్ ఆధ్వర్యంలో శనివారం తన స్వగృహంలో నూతనంగా మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ గౌడ్‌ను, అలాగే బీజేపీ పట్టణ నూతన అధ్యక్షుడిగా నియమితులైన దోనికెల నవీన్‌ను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజాసేవలో విజయ వంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బొమ్మల శివ, డీఈ నాగేశ్వరరావు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ రాజ్‌కుమార్, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

మత్తులో విద్యార్థులు చిత్తు కావద్దు

జూ. సివిల్ జడ్జి వి. మాధవి .



మెట్ పల్లి కల్చరల్,ప్రభాత వార్త: మత్తులో విద్యార్థులు చిత్తు కావద్దని మెట్ పల్లి జూనియర్ సివిల్ జడ్జి వినుకొండ మాధవి అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె మాట్లాడుతూ, నేడు వివిధ రకాల మాదక ద్రవ్యాలు విద్యార్థులకు అందుబాటులోకి రావడం దురదృష్టకరం అన్నారు. మాదకద్రవ్యాల దుర్వినియోగ బాధితులకు చట్టపరమైన సేవలు మరియు మాదకద్రవ్యాల ముప్పు నిర్మూలన 2015 పథకం నేటి యువతని రక్షించడం కోసం ప్రభుత్వం రూపొందించినప్పటికి దాని గూర్చి అవగాహన లేక నేటి విద్యార్థులు, యువత మత్తులో చిత్తవుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. పోలీసులు కూడా డ్రగ్స్ వాడకం మరియు విక్రయ ప్రాంతాలపై దృష్టి సారించి వ్యాపారులపై ఉక్కుపాదం మోపాలని సూచించారు. డ్రగ్స్ ఆకర్షణకు నేటి టీనేజ్ విద్యార్థులు దూరంగా ఉండి, చదువుపై మాత్రమే దృష్టి సారిస్తే జీవితంలో ఉన్నతంగా రాణిస్తారని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులచేత డ్రగ్స్ కి దూరంగా ఉంటాం అని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మేజిస్ట్రేట్ కి కళాశాల అధ్యాపక బృందం శాలువాతో సన్మానం చేసారు. ఈ కార్యక్రమం లో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దయ్యా రాజారాం, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలేటి రామ్ రెడ్డి, ఎస్సై పబ్బా కిరణ్ కుమార్, న్యాయవాదులు కోటగిరి వెంకటస్వామి, గడ్డం శంకర్ రెడ్డి, పుప్పాల భాను మూర్తి, తోగిటి రాజ శేఖర్, ఎలాల మధుసూదన్ రెడ్డి, నేరెళ్ల శ్రీధర్, గజేల్లి రామ్ దాస్, తలారి రాజశేఖర్, కోటగిరి చైతన్య, బాస రాములు, ప్రిన్సిపాల్ యస్. దేవరాం , అధ్యాపకులు శ్రీనివాస్, ప్రతిభా, స్వర్ణలత, మంజుల పాల్గొన్నారు.

కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర రాజీనామా చేయాలి

యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

: నీట్ పరీక్ష పేపర్ లీకేజీ బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర రాజీనామా చేయాలని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో సిరిసిల్ల బ్రిజ్జి పై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ నీట్ పరీక్ష లీకేజీ వల్ల 21 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని ఇప్పటికైనా బీజేపీ ప్రభుత్వం విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే బర్తరఫ్ చేసి పరీక్షలు నిష్పక్షపాతంగా నిర్వహించాలన్నారు . ఈ కార్యక్రమంలో సిరిసిల్ల నియోజకవర్గ అధ్యక్షుడు చుక్కా రాజశేఖర్, వేములవాడ నియోజవర్గ అధ్యక్షుడు నవీన్, యూత్



కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిదులు రెడ్డిమళ్ళ భాను, గుడిసె ప్రభాకర్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శులు నాగం మురళి, శేఖర్ శౌర్య నాయక్, ఎడ్ల తిరుపతి, వేములవాడ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్,సిరిసిల్ల టౌన్ అధ్యక్షులు పోగుల దేవరాజు , తంగలపల్లి మండల అధ్యక్షులు ప్రశాంత్,గంభీరావుపేట మండల అధ్యక్షులు స్వామి, చుక్క రామస్వామి,దండుగుల శేఖర్, నక్క సాయి, సోహెల్ , నక్క నవీన్,శ్యాగ కుమార్, రాగుల చరణ్,షేక్ ఇర్ఫాన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇరువురి యువకుల మృతి

గంభీరావుపేట, ప్రభాతవార్త:

అతివే గం రెండు కుటుంబాల్లో విషాదాన్ని నింపింది. కారు చెట్టుకు ఢీకొన్న సంఘటనలో గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన ఇరువురు యువకులు మృత్యువాతకు గురయ్యారు. హృదయ విషాద సంఘటన శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. మండల కేంద్రానికి చెందిన కోట అనిల్ (24), బంగ్ల అన్వేష్ గౌడ్ (25), దుంపల వికాస్ అనే యువకులు కారులో కామారెడ్డికి వెళ్లి తిరిగి మండల కేంద్రానికి వస్తుండగా కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం కాకుల గుట్ట తండా శివారులో కారు అతివేగంతో చెట్టుకు ఢీకొట్టింది. అనిల్ అక్కడికక్కడే మృతిచెందగా తీవ్ర గాయాలతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న అన్వేష్ గౌడ్, వికాస్ లను చికిత్స నిమిత్తం మొదట కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి, ఆ తదుపరి హైదరాబాద్ యశోద ఆసుపత్రికి తరలించారు. అన్వేష్ గౌడ్ చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున మృతిచెందగా, తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్న వికాస్ పరిస్థితి విషమంగా ఉంది. అతివేగమే మృతికి గల కారణంగా సంఘటన స్థల తీవ్రతను బట్టి తెలుస్తుంది. అతివేగంతో కారు చెట్టును ఢీ





కొట్టి కారు నుజ్జు నుజ్జు కాగా అందులోని వారిని తీయడానికి గ్యాస్ కట్టర్లు, గునపాలు ఉపయోగించ వలసిన పరిస్థితి ఏర్పడింది. ప్రమాదంలో ఇరువురు యువకుల మృతి, మరొక్క యువకుని పరిస్థితి విషమంతో ఆ కుటుంబీకుల రోదనలు మిన్నంటాయి. అనిల్, అన్వేష్ గౌడ్ కుటుంబాలకు ఒక్కడే కుమారుడై తల్లిదండ్రుల బాగోగులు చూసుకునే సమయంలో మృత్యువు కబళించడం కుటుంబీకులు స్నేహితులు, ప్రజలు కన్నీటి పర్యతమయ్యారు. దారి పొడవునా బారులు తీరి ఆ యువకులకు కన్నీటి వీడ్కోలు పలికారు.

విద్యుత్ ను సక్రమంగా సరఫరా చేయాలి

అవసరం ఉన్నప్పుడు త్రీఫేస్ అందజేయాలి 200 యూనిట్లు లోపు అర్హులైన వారికిఉచితంగా అందజేయాలి ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

విద్యుత్ సక్రమంగా ఇస్తూ..మరమ్మత్తులు త్వరితగతిన పూర్తి చేయాలి ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ పేర్కొన్నారు జగిత్యాల జిల్లా కేంద్రంలో విద్యుత్ ప్రగతి భవన్లో విద్యుత్ అధికారులతో జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ సమీక్ష సమావేశ నిర్వహించారుసందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూజగిత్యాల నియోజకవర్గంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పైన ఉన్న విద్యుత్ లైన్ ను ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణాలకు ఇబ్బంది కాకుండా షిఫ్ట్ చేయాలీ.గ్రామాల్లో ఉదయం తాగు నీటి సరఫరా విషయం లో త్రీఫేస్ కరెంట్ లేక ఇబ్బంది కలుగుతుంది అని దృష్టికి వచ్చింది. జగిత్యాల నియోజకవర్గం పరిధిలో గ్రామాల్లో తాగునీటికి సరఫరాకు, ఖరీఫ్ లో పంట సాగుకు ఇబ్బంది కలగకుండా ఉదయం 3ఎ ఎం వరకే త్రీఫేస్ కరెంటును ఇవ్వాలి. మెడికల్ కాలేజీ కి నలువైపులా రోడ్డు పనులకు ఇబ్బందిగా ఉన్న కరెంటు పోల్స్ లను త్వరిత గతిన షిఫ్టింగ్ చేయాలని ,రోడ్డు పనులకు అవరోధంగా ఉన్నాయి..గత ఏడాది నుండి రోడ్డు కాంట్రాక్టర్ పోల్స్ షిఫ్టింగ్ గురించి వేచి ఉన్నారు.విద్యుత్ అధికారుల నిర్లక్ష్యయ వైఖరిని తీవ్రంగా పరిగణిస్తున్న...త్వరిత గతిన షిఫ్టింగ్



చేయాలి.వర్షాకాలంలో ప్రజలకు విద్యుత్ సమస్య లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలీ .అర్హులకు 200 యూనిట్ల కరెంట్ అందించే విదంగా చూడాలని అన్నారు.రైతులకు ఇబ్బందిలేకుండా పంట పొలాల్లో,గ్రామాల్లో ప్రజలకు సమస్య లేకుండా వంగిపోయిన,ఇరిగిపోయిన పోల్స్ ను త్వరిత గతిన మార్చే విదంగా చర్యలు తీసుకోవాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు.ఉద్యోగుల ప్రెండ్లీ ప్రభుత్వం లో ప్రజలకు విద్యుత్ సమస్యలు రాకుండా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఈ సుదర్శనం,డి ఈ గంగారం, ఎ డి ఈ లు జవహర్ నాయక్, సిందూర్ శర్మ, ఎస్ ఎ ఓ శ్రీనివాస్, ఎ ఈ లు,విద్యుత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పల్స్ పోలియోకు అన్ని ఏర్పాట్లు పూర్తి

చందుర్తి / ప్రభాతవార్త

చందుర్తి మండలం లో ఆదివారం జరిగే పల్స్ పోలియోకు అన్ని ఏర్పాటు పూర్తి చేసినట్లు చందుర్తి వైద్యాధికారి వేణుమాధవ్ తెలిపారు, చందుర్తి ఆరోగ్య కేంద్ర పరిధిలో చందుర్తి, రుద్రంగి మండలాల్లో 3353 ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు, 33 పోలింగ్ కేంద్రాలను, ఒక మొబైల్ కేంద్రాన్ని ఏర్పాటుచేసి అర్హులైన చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు, పోలియో చుక్కల కార్యక్రమంలో సూపర్వైజర్లు,ఏ ఎన్ ఎం లు, ఆశా కార్యకర్తలు సేవలందిస్తారన్నారు,

విద్యార్థులకు పలకల పంపిణీ

నూతనకల్..జూన్ 27 ప్రభాతవార్త..

మండల పరిధిలోని ఎర్రపహాడ్ ప్రాథమిక పాఠశాలలోని ప్రీ ప్రైమరీ ఒకటవ తరగతి విద్యార్థులకు నూతనకల్ మాజీ సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా అశోక చక్రవర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం పలకల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆ ఫౌండేషన్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కళావతి ఉపాధ్యాయులు మాధవి జ్యోతి ఫౌండేషన్ సభ్యులు విద్యార్థులు ఉన్నారు.

బాల్క సుమన్‌ను పరామర్శించిన మాజీ జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను,ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించినందుకు గాను బీఆర్ఎస్ నాయకులు,తెలంగాణ ఉద్యమకారులపై ప్రభుత్వం అక్రమంగా కేసులు బనాయించిందని జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ మండిపడ్డారు. రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగానే అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపించారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇటీవలే జైలు నుండి విడుదలైన తన సహచర మిత్రుడు,తెలంగాణ ఉద్యమకారుడు,మాజీ ఎంపీ,మాజీ విప్ బాల్క సుమన్ ని దావ వసంత సురేష్ శనివారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించారు.ఈ సందర్భంగా బాల్క సుమన్‌కు ఆమె తన పూర్తి సంఘీభావాన్ని ప్రకటించారు.అనంతరం దావ వసంత సురేష్ మాట్లాడుతూ,అధికార పక్షం ఎన్ని కుట్రలు చేసినా,అక్రమ కేసులతో భయభ్రాంతులకు గురిచేయాలని చూసినా తెలంగాణ ఉద్యమకారులు వెనకడుగు వేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.ప్రజా సమస్యలపై నిరంతరం గళం విప్పుతూనే ఉంటామని,ప్రభుత్వ నిరంకుశ పోకడలకు వ్యతిరేకంగా తామంతా బాల్క సుమన్ గారికి అండగా ఉంటామని ఈ సందర్భంగా ఆమె పునరుద్ఘాటించారు.



నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన సర్పంచ్



ముస్తాబాద్ ప్రభాత వార్త:

ముస్తాబాద్ మండలం కొండాపూర్ గ్రామములో కేంద్ర ప్రభుత్వ నిధులతో 20 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని శనివారం గ్రామ సర్పంచ్ పెండ్యాల మహిపాల్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిరిసిల్ల నియోజక వర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రానికి సచివాలయం ఎంత అవసరమో గ్రామానికి గ్రామపంచాయతీ అంతా అవసరమని అని అన్నారు.ఆయా పార్టీలు ఎలక్షన్ సమయాల్లో రాజకీయం చేయడం సరికాదని అన్నారు.త్వరలో రైతులకు రైతు భరోసా నిధులు విడుదల చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామఉప సర్పంచ్ పర్శరాములు,గ్రామ వార్డు సభ్యులు కొత్తపల్లి శివ,న్యాలం జ్యోతి,గ్రామ కార్యదర్శి లక్ష్మణ్,ఫీల్డ్ అసిస్టెంట్ బాబు,మండల తహశీల్దార్ ఎండి ఫారూఖ్,ఎంపీఓ వాజిద్,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి,ఆత్మ కమిటీ చైర్మన్ కొడం రాజిరెడ్డి,యారటీ కరుణాకర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి,మందా బాల్ రెడ్డి, బొందుగుల దేవిరెడ్డి, ఎఎంసి డైరెక్టర్ క్యారం రాజు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

భక్తిశ్రద్ధలతో మొహర్రం వేడుకలు



గంభీరావుపేట, ప్రభాతవార్త:

భక్తిశ్రద్ధలతో మొహర్రం వేడుకలు శనివారము సాయంత్రం గంభీరావుపేట మండలం గజ సింగవరం గ్రామంలో ఘనంగా జరిగాయి. మొహర్రం వేడుకలను పురస్కరించుకుని పీరీలను దారి పొడవునా ఊరేగింపు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో ప్రజలు పీరీలకు దట్టీలు, ఊదు, కుడుక పేర్లు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం పీరీలను చెరువులో నిమజ్జనం చేశారు. వేడుకలలో గ్రామానికి చెందిన ప్రజలు పాల్గొన్నారు.

అదుపుతప్పి ఇంటిలోకి దూసుకెళ్లిన లారీ

తిరుమలగిరి జూన్ 27 ప్రభాతవార్త.

నిద్రమత్తు, మితిమీరిన వేగం ఓ భారీ ప్రమాదానికి కారణమైంది. తిరుమలగిరి మండలం జలాల్పురం బస్టాండ్ సమీపంలోని ఆంజనేయ స్వామి గుడి దగ్గర వలిగొండతోరూర్ 365 పి జాతీయ రహదారిపై ఒక లారీ నియంత్రణ కోల్పోయి నేరుగా ఓ ఇంటిపైకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఇల్లు పూర్తిగా ధ్వంసమవగా, అదృష్టవశాత్తూ ఎవరికీ ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.ఘటన వివరాల్లోకి వెళితే..తమిళనాడు రాష్ట్రానికి చెందిన గివి 20 తీళీ 0268 నంబర్ గల లారీ శనివారం తెల్లవారు జామున అతివేగంతో దూసుకువచ్చింది. డ్రైవర్ నిద్రమత్తులో ఉండటంతో వాహనం అదుపు తప్పి, రోడ్డు పక్కనే ఉన్న గుగులోతు వెంకన్న అనే వ్యక్తి ఇంట్లోకి దూసుకెళ్లింది. ప్రమాద సమయంలో వెంకన్న కుటుంబ సభ్యులెవరూ ఇంట్లో

సీసీ రోడ్డు పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ అనంతారం గ్రామంలో పది లక్షల రూపాయల ఉపాధి హామీ నిధులతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు శనివారం రోజున జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మహిళా సాధికారతకు,పేద ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని తెలిపారు.నిరుపేదల సొంతింటి కల సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామని,అదేవిధంగా గ్రామాల్లో స్థలాన్ని గుర్తిస్తే మహిళా సంఘాల భవనాల నిర్మాణానికి తక్షణమే నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని నూతన రోడ్డు పనులను నాణ్యతా ప్రమాణాలతో,త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.జగిత్యాల జిల్లా కేంద్రాన్ని విద్యా,వైద్య రంగాలకు ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మధ్యాహ్న భోజనంతో పాటు అల్పాహారాన్ని అందిస్తూ పౌష్టికాహారాన్ని చేకూరుస్తున్నామని, నిరుపేదలకు నాణ్యమైన కార్పొరేట్ వైద్య సేవలను అందించడమే లక్ష్యంగా 235 కోట్ల వ్యయంతో నూతన హాస్పిటల్ భవనాన్ని నిర్మిస్తున్నామని,త్వరలోనే జిల్లా కేంద్రంలో 730 పడకల ఆసుపత్రి ప్రజలకు అందుబాటులోకి రానుందని వెల్లడించారు.ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ రెండు ఎకరాల లోపు ఉన్న చిన్న,సన్నకారు రైతులకు రైతు భరోసా నిధులను మంజూరు చేశామని వివరించారు.పేద,మధ్యతరగతి ప్రజల కోసం సన్నబియ్యం పంపిణీ ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రేషన్ కార్డుల జారీ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తోందని స్పష్టం చేశారు.అయితే అనంతరం నేషనల్ హైవే వంతెన సమస్యపై తాము కేంద్ర ప్రభుత్వానికి,స్థానిక ఎంపీ దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినప్పటికీ ఫలితం మాత్రం శూన్యంగా మిగిలిందని ఆయన విమర్శించారు.తెలంగాణ ప్రభుత్వం నిరంతరం పేదల పక్షపాతిగా పనిచేస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గడ్డం నారాయణ రెడ్డి,పాక్స్ చైర్మన్ సందీప్ రావు,సర్పంచులు రవీనా మహేష్,మల్లేష్,ఏఈ విజయ్,మాజీ ఎంపీటీసీ సురేందర్ రెడ్డి,ముఖ్య నాయకులు బాల ముకుందం,నక్కల రవీందర్ రెడ్డి,గంగన్న,గాదె శ్రీనివాస్,సురేష్‌లతో పాటు గ్రామ,మండల స్థాయి ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగిత్యాలలో చాత్రోన్ కీ గూంజ్

జగిత్యాల టౌన్ ,ప్రభాత వార్త



కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి బోగోజి ముఖేష్ కన్నా ఆధ్వర్యంలో జగిత్యాలలో "చాత్రోన్ కీ గూంజ్" కార్యక్రమాన్ని శని విద్యార్థులతో నిర్వహించారు . ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య , జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ మాట్లాడుతూ లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ దేశంలో విద్యార్థుల,యువకులు,విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలు అత్యంత ఆందోళనకరంగా మారాయని బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల వల్ల విద్యార్థుల యువత భవిష్యత్తు ప్రమాదం లో పడిందని పరీక్ష ప్రశ్నాపత్రాల లీకేజీలు ఉపాధి అవకాశాలు కొరత ద్వారా కేంద్ర ప్రభుత్వం విద్యార్థులను నిరుద్యోగ యువతను మోసం చేసిందని,ఈ పరిస్థితులకు నిరసనగా లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా విద్యార్థులు యువతతో



ప్రత్యక్షంగా మమేకమై వారి సమస్యలు అభిప్రాయాలు తెలుసుకుంటూ "చాత్రోన్ కీ గూంజ్ "ఉద్యమాన్ని ప్రారంభించారని అన్నారు. దేశంలోని ప్రధాన నగరాలు ఈ ఉద్యమంలో భాగంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.విద్యార్థులు నిరుద్యోగ యువత సమస్యలను జాతీయ చర్చ అంశంగా మార్చడమే ఈ ఉద్యమ ప్రధాన ఉద్దేశం అని రాహుల్ గాంధీ విద్యార్థుల యువకుల సమస్యలు సూచనలను తెలుసుకోవడానికి ప్రయత్నిస్తున్నారని తెలిపారు.దేశ భవిష్యత్తు విద్యార్థుల కలల పైన ఆధారపడి ఉందని విద్యారంగంలో సమగ్ర సంస్కరణలు సాధించేందుకు కాంగ్రెస్ పార్టీతో కలిసి ఉద్యమంలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమం లో పీసీసీ సభ్యులు గిరి నాగ భూషణం, పిసిసి సెక్రెటరీ బండ శంకర్,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు దయాల శరత్,ఎన్ ఎస్ యు ఐ పట్టణ అధ్యక్షులు చెట్టే భార్గవ్,కాంగ్రెస్ సేవాదళ్ పట్టణ అధ్యక్షులు ద్యావనపల్లి. రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

సెర్ప్ ఆధ్వర్యంలో ఘనంగా హెలెన్ కెల్లర్ జయంతి వేడుకలు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

అమెరికాలోని అలబామా రాష్ట్రంలో జన్మించి, చిన్నతనంలోనే తీవ్రమైన జ్వరంతో చూపు, వినికిడి,మాట కోల్పోయినప్పటికీ, అపారమైన ఆత్మవిశ్వాసంతో ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిన స్ఫూర్తిప్రదాత హెలెన్ కెల్లర్ జయంతి వేడుకలు శనివారం జిల్లా కేంద్రంలో ఘనంగా జరిగాయి. గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగుల సమక్షంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మొదటగా హెలెన్ కెల్లర్ చిత్రపటానికి పూలమాలలు వేసి,నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి యం.రఘువరణ్ మాట్లాడుతూ, అంధత్వం,వికలాంగత్వం అనేది శరీరానికే గానీ మనసుకు కాదని,దృఢ సంకల్పంతో అనుకున్నది సాధించవచ్చని హెలెన్ కెల్లర్ నిరూపించారని కొనియాడారు.దివ్యాంగుల కోసం సెర్ప్ ఆధ్వర్యంలో ప్రత్యేక సంఘాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.సదరమ్ ధ్రువీకరణ పత్రం కలిగి ఉండి,పింఛన్ పొందుతున్న అర్హులైన ప్రతి దివ్యాంగ పురుషుడు,స్త్రీ తప్పనిసరిగా ఈ సంఘాలలో చేరాలని పిలుపునిచ్చారు. ఇందుకు సెర్ప్ సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సహకరిస్తారన్నారు.అనంతరం జిల్లా సంక్షేమ అధికారి ఏ. భాస్కర్ మాట్లాడుతూ,దివ్యాంగుల సంక్షేమానికి తమ శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని,వారికి కావలసిన సహాయక పరికరాలు,చికిత్సలను అందిస్తామని హామీ ఇచ్చారు.సెర్ప్ ఆధ్వర్యంలో దివ్యాంగుల కోసం ప్రత్యేక కేంద్రాలతో పాటు,వారి స్వయం ఉపాధి కోసం ప్రత్యేక యూనిట్లను ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా అదనపు ప్రాజెక్టు పి.సునీత వెల్లడించారు. దివ్యాంగులందరూ ఈ





అవకాశాన్ని ఉపయోగించుకుని సంఘాల్లో సభ్యులుగా చేరాలని కోరారు.ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల కేంద్రానికి చెందిన అంధ కళాకారుడు రవి పాడిన స్ఫూర్తిదాయకమైన పాటలు సభికులను ఎంతగానో ఉత్తేజపరిచాయి. అనంతరం రవిని శాలువాతో ఘనంగా సన్మానించి,ప్రత్యేక చేతికర్రను బహూకరించారు. ఈ వేడుకల్లో జిల్లా దివ్యాంగుల ప్రాజెక్టు మేనేజర్ ఎస్.రమేష్,జిల్లా పింఛన్ ప్రాజెక్టు మేనేజర్ నాగేశ్వర్ రావు,జిల్లా ఏపీఎం వి.గంగాధర్, కార్యాలయ సిబ్బంది విజయలక్ష్మి ,భాగ్య,కిరణ్ వివిధ మండలాల నుండి వచ్చిన దివ్యాంగులు, సిబ్బంది పాల్గొన్నారు.



టామ్‌కామ్ ఎన్రోల్మెంట్‌కు విశేష స్పందన

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో శనివారం టామ్‌కామ్ ఆధ్వర్యంలో విదేశీ ఉద్యోగ అవకాశాల కోసం నిర్వహించిన ప్రత్యేక ఎన్రోల్మెంట్ కార్యక్రమం కు చక్కని స్పందన లభించింది.ఈ కార్యక్రమానికి టామ్‌కామ్ జనరల్ మేనేజర్ కె. నాగభారతి, జిల్లా ఉపాధి కల్పన అధికారి బి. సత్యమ్మ లు హాజరయ్యారు. ఈ సదస్సుకు 116 మంది నిరుద్యోగ యువత తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ కె. నాగభారతి వివిధ దేశాల్లో ఉన్న ఉద్యోగ అవకాశాలు, అర్హతలు, ఎంపిక ప్రక్రియ, ఇంటర్వ్యూ విధానాలపై అభ్యర్థులకు అవగాహన కల్పించారు. అలాగే విదేశీ సంస్థలు అభ్యర్థులను ఎంపిక చేసే విధానం, ఉద్యోగులకు అందించే వేతనాలు, వసతి, ఇతర సౌకర్యాల గురించి వివరించారు.ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని యువత భవిష్యత్తును మెరుగుపరుచుకోవాలన్నారు.

మోరాపెల్లిలో ఘనంగా మొహరం వేడుకలు

పాల్గొన్న పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ మోరాపెల్లి గ్రామంలో మొహరం వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ ఉత్సవాల్లో పాల్గొన్న పాక్స్ అధ్యక్షులు మహిపాల్ రెడ్డికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన పెద్దపుల్ల వేషధారులు ఆశీర్వాదాలు అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మొహరం పండుగ మత సామరస్యానికి, సోదరభావానికి ప్రతీక అని కొనియాడారు.పీర్ల దీవెనలతో గ్రామ ప్రజలంతా సుఖశాంతులు,ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంగరాజాం,మైనార్టీ నాయకులు అబ్దుల్ భాషా, అమీర్,గ్రామస్థులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ గృహ ప్రవేశ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ జాబితాపూర్ గ్రామంలో ముత్తునూరి నీరజ రాజు దంపతుల నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమానికి జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై నూతన గృహంలోకి అడుగుపెట్టిన లబ్ధిదారులకు ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసి,వారికి చీరను కానుకగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గడ్డం నారాయణ రెడ్డి,మాజీ ఏఎంసీ చైర్మన్ నక్కల రవీందర్ రెడ్డి,గ్రామ సర్పంచ్ మహేష్,మాజీ సర్పంచ్ అంకం సతీష్‌లతో పాటు స్థానిక వార్డు సభ్యులు,గ్రామ నాయకులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



స్పేస్ ల్యాబ్‌ను ప్రారంభించిన పారమిత

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:

పాఠశాల విద్యా రంగంలో ఒక సరికొత్త మైలురాయిని అధిగమిస్తూ, కరీంనగర్, పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాల అత్యాధునిక ఖిపారమిత స్పేస్ ల్యాబ్‌ఖిను ప్రారంభించిందనీ ఒక ప్రకటనలో యాజమాన్యం శనివారం పేర్కొన్నారు.పాఠశాల స్థాయిలో అంతరిక్ష విద్యను (స్పేస్ ఎడ్యుకేషన్) పరిచయం చేసిన మొట్టమొదటి విద్యాసంస్థగా పారమిత జిల్లాలోనే సరికొత్త చరిత్ర సృష్టించిందన్నారు.ఈ ల్యాబ్ ప్రారంభం విద్యార్థులలో భవిష్యత్తుకు అవసరమైన శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించడానికి, ప్రయోగాత్మక అభ్యాసాన్ని అందించడానికి ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందనీ తెలిపారు.విద్యార్థులలో చిన్న వయస్సు నుంచే ఉత్సుకతను రేకెత్తించడానికి, ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి, శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించడానికి ఈ స్పేస్ ల్యాబ్‌ను ప్రత్యేకంగా రూపొందించారనీ పేర్కొన్నారు.యాక్టివిటీబేస్డ్,ప్రాక్టికల్ లెర్నింగ్ ద్వారా విద్యార్థులు అంతరిక్ష శాస్త్రం, ఖగోళ శాస్త్రం, శాటిలైట్ టెక్నాలజీ, రాకెట్రీ, రోబోటిక్స్, అంతరిక్ష పరిశోధనలకు సంబంధించిన అంశాలపై పట్టు సాధిస్తారన్నారు.ఇది అభివృద్ధి చెందుతున్న సరికొత్త సాంకేతికతలపై వారికి లోతైన అవగాహనను కల్పిస్తుందన్నారు.ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ ఇ. ప్రసాద్ రావు మాట్లాడుతూ, "అంతరిక్ష విద్య అంటే కేవలం గ్రహాలు, నక్షత్రాల గురించి చదువుకోవడం మాత్రమే కాదన్నారు. ఇది విద్యార్థులు పెద్ద కలలు కనేలా, శాస్త్రీయంగా ఆలోచించేలా,రేపటి భవిష్యత్తు ఉద్యోగాలకు సిద్ధమయ్యేలా ప్రేరేపిస్తుందన్నారు.ఇది ఏరోస్పేస్ ఇంజనీరింగ్, రోబోటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (తి), ఖగోళ శాస్త్రం, ఆస్ట్రోఫిజిక్స్ వంటి అనేక అత్యాధునిక రంగాలలో వైవిధ్యమైన కెరీర్ అవకాశాలకు ద్వారాలు తెరుస్తుంది" అని అన్నారు.కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల చైర్మన్ ఇ. ప్రసాదరావు, డైరెక్టర్స్ ప్రసూన, రష్మిత, రాకేష్, అనుకర్ రావు, వినోద్ రావు, వి.యు.యం. ప్రసాద్, హన్మంతరావు, ప్రిన్సిపాల్ గోపీకృష్ణ, కోఆర్డినేటర్లు,



ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

ఆదేశాలు జారీ చేసిన కమీషనర్ ప్రఫుల్ దేశాయ్

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త

:ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక ఓటర్ల సంక్షి ప్త సవరణ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా పూర్తి చేసేలా భూత్ లెవల్ సూపర్ వైజర్లు, అసిస్టెంట్ ఎలక్టోరల్ అధికారులు చర్యలు తీసుకోవాలని (ఈఆర్ఓ) నగరపాలక సంస్థ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ ఆదేశించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో శనివారం బూత్ లెవల్ సూపర్‌వైజర్లు, అసిస్టెంట్ ఎలక్టోరల్ అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిపై చర్చించారు. ప్రక్రియ వేగవంతం పై పలు సూచనలు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. అనంతరం కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ నగరంలో పర్యటించారు. నగర వ్యాప్తంగా బూత్ వారిగా కొనసాగుతున్న ప్రత్యేక ఓటర్ల సంక్షి ప్త సవరణ ప్రక్రియను తనిఖీ చేసి పరిశీలించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ ఫీల్డ్ లెవల్ సమస్యలను స్వయంగా పరిశీలించారు. ఎస్ఐఆర్ చేపడుతున్న విధానం పై బిఎల్ఓ అధికారులను వివరాలు అడిగి తెలుకొని పలు సూచనలతో ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక ఓటర్ల సంక్షి ప్త సవరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా పూర్తి చేయాలన్నారు. విధుల్లో నిరక్ష ్య్ల చేయకుండా, భాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలన్నారు. అనుమతి లేకుండా ఎలాంటి సెలవులు తీసుకోవడానికి తావులేదని స్పష్టం చేశారు. ఓటర్ సంక్షి ప్త సవరణ పూర్తయ్యే వరకు బూత్ లెవల్ అధికారులను ఎప్పటికప్పుడు పర్యవేక్షి ంచాలన్నారు. మొదటి వారం రోజుల పాటు పోలింగ్ బూత్ ప్రకారం బిఎల్ ఓలు డోర్ టూ డోర్ తిరిగి... ఒక ఓటరుకు రెండు చొప్పున ఎన్యుమరేషన్ ఫారాలను అంద జేయాలన్నారు. ఎన్నికల సంఘం ఇచ్చిన ఫార్మాట్ ప్రకారం ఓటర్ వివరాలను నమోదు చేసేలా బిఎల్ఓ లు చర్యలు తీస్కోవాలన్నారు. ఫారాలను ఫార్మాట్ ప్రకారం వివరాలను పూరించేలా అవగాహన చేయాలని ఆదేశించారు. ఫీల్డ్ లెవల్ లోనే ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ప్రకారం ఎప్పటికప్పుడు ఆన్ లైన్ ఆప్ లో వివరాలను నమోదు చేయాలన్నారు. అంతే కాకుండా ఓటర్ల నుండి సేకరించిన దరఖాస్తుల వివరాలను ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేసి అప్‌డేట్స్ చేయాలని సూచించారు. బూత్ లెవల్ అధికారులు క్షేత్రస్థాయిలో ఓటర్ల ఇళ్లకు వెళ్లినప్పుడు ఎదురవుతున్న సాంకేతిక, ఇతర సమస్యలు ఏమున్నా గుర్తించి వెంటనే పరిష్కరించేలా చర్యలు తీస్కోవాలని ఆదేశించారు. ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ సమయంలోనే శాశ్వంగా వలస వెళ్లిన... చనిపోయిన ఓటర్లు ఉంటే ఫీల్డ్ లెవల్ లోనే విచారణ చేసి షిఫ్టెడ్, డెత్ డిక్లరేషన్ చేసి... దరఖాస్తు పైన రాయాలని అన్నారు. అలాంటి వాటిని వెంటనే ఆప్ లో అప్ లోడ్ చేయాలని ఆదేశించారు. పంపిణీ చేసిన ఎన్యుమరేషన్ దరఖాస్తుల్లో ఒక ఫారంను ఫొటోతో సహా బిఎల్ఓ లు సేకరించాలని... ఇంకో ఫారాన్ని సంతకం చేసి ఓటర్ కు అందించాలని సూచించారు. ఓటర్ సంక్షి ప్త సవరణ ప్రక్రియలో ప్రతి బిఎల్ఓ కు ఒక అదనపు సిబ్బందిని కూడ నగరపాలక సంస్థ ఉద్యోగ సిబ్బంది నుండి అనుసంధానం చేస్తున్నట్లు తెలిపారు. 1500 పైగ ఓటర్లు ఉన్న బిఎల్ఓ లకు అవసరాన్ని బట్టి అదనంగా ఇద్దరు సిబ్బందిని ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారాల్లో ఓటర్ వివరాలు సక్రమంగా ఉండేలా చూస్కోవడం బిఎల్ఓ, సూపర్ వైజర్ భాధ్యతే అన్నారు. డ్రాఫ్ట్ ఎలక్టోరల్ లో ఎర్రర్, అన్ కలెక్టెబుల్ వారితో పాటు ఫార్మాట్ ప్రకారం వివరాలు నింపని వారికి నోటీసులు అందించేలా సూపర్ వైజర్లు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రత్యేక ఓటర్ సంక్షి ప్త సవరణ ప్రక్రియలో ఎలాంటి తప్పులు, పొరపాట్లు జరగకుండా సూపర్ వైజర్లు, మానిటరింగ్ అధికారులు జాగ్రత్త చర్యలు తీస్కోవాలన్నారు. అత్యంత పారదర్శకంగా, నిర్దేశిత గడువులోగా ప్రాధాన్యత క్రమంలో ఓటర్ సవరణ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్యుమరేషన్ ఫారాల సేకరణ ప్రకారం ప్రతి ఓటర్ వివరాలను ఆన్ లైన్ ఆప్ లో అప్ లోడ్ చేసేలా చర్యలు తీస్కోవాలని ఆదేశించారు. జూన్ 25 నుండి జులై 24 వరకు ఇంటింటికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, స్వీకరణ, జూలై 31 న ఓటర్ డ్రాఫ్టింగ్ జాబితా విడుదల, జులై 31 నుండి ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు, క్లెయిమ్ ల స్వీకరిస్తామని తెలిపారు. ఆగస్టు 30 నుండి అభ్యంతరాలను పరిష్కరించి, అక్టోబర్ 1 ఓటర్ తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన డైట్ లైన్ ప్రకారం సర్ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. నగర ప్రజలు ప్రత్యేక ఓటర్ సంక్షి ప్త సవరణ ప్రక్రియకు సరైన సమాచారంతో బిఎల్ఓ లకు ఫారాలను అందజేయాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ పై బిఎల్ఓ లు, సూపర్ వైజర్లు అసిస్టెంట్ ఎలక్టోరల్ అధికారులు చాలా జాగ్రత్తగా అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కమీషనర్లు సువార్త, ఆయాజ్, డిప్యూటీ కమీషనర్ ఖాధర్ మొహియుద్దీన్, అసిస్టెంట్ కమీషనర్ రాజ్ మనోహర్, అసిస్టెంట్ ఎలక్టోరల్ అధికారులు పాల్గొన్నారు.



ఎల్ఎమ్‌డీని వెంటనే నీటితో నింపండి

ఎమ్మెల్యే గంగుల కమలాకర్

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

కరీంనగర్ ఎల్ఎమ్‌డీ జలాశయంలో నీటి నిల్వలు అడుగంటి, డెడ్ స్టోరేజ్ స్థాయికి పడిపోవడంపై మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిరక్ష ్య్లతోనే ఈ పరిస్థితి తలెత్తిందని విమర్శిస్తూ, బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఎండిపోయిన జలాశయంలో శనివారం ఆయన వినూత్న నిరసన చేపట్టారు.మేడిగడ్డ ప్రాజెక్టు మరమ్మతులు చేపట్టకపోవడంతో వేలాది క్యూసెక్కుల నీరు వృథాగా సముద్రం పాలవుతోందన్నారు. ఆ నీటిని ఎల్లంపల్లి, మిడ్ మానేరు మీదుగా ఎల్ఎమ్‌డీకి తరలించాలని డిమాండ్ చేశారు.గతంలో ఎప్పుడూ లేని విధంగా జూలైలో నీటి నిల్వలు పడిపోయాయని, కరీంనగర్ ప్రజలకు త్రాగునీరు, హుజురాబాద్, మానకొండూరు రైతులకు సాగునీరు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం బేషాజాలకు పోకుండా తక్షణమే కన్నెపల్లి మోటార్లను ఆన్ చేసి జలాశయాలను నింపాలని కోరారు. లేనిపక్షంలో బిఆర్ఎస్ శ్రేణులే రంగంలోకి దిగి నీటిని నింపుతామని హెచ్చరించారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎప్పుడూ 10.3 టీఎంసీల నీటిని నిల్వ ఉంచి, ప్రజలకు సాగు, త్రాగునీటి ఇబ్బందులు లేకుండా చూశామని గుర్తు చేశారు.ప్రజలకు నీరందే వరకు తమ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కరీంనగర్ వార్త

అల్ఫోర్స్ విద్యార్థులకు ప్రశంసా పత్రాలు

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:

విద్యార్థులకు వివిధ అంశాల పట్ల విస్తృతమైన అవగాహన ఉండాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం



కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాల విద్యార్థులకు వివిధ ఒలింపియాడ్లలో ప్రశంసాపత్రాలు రావడం పట్ల ఏర్పాటు చేసినటువంటి అభినందన సభకు ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. విద్యార్థులకు ప్రాథమిక దశ ఉండే వివిధ రకాల పోటీ పరీక్షల పట్ల అవగాహన కల్పించడమే కాకుండా వాటిలో పాల్గొని విజేతలుగా నిలబడేదందుకు కృషి చేయాలని చెప్పారు. ప్రతి విద్యార్థి తరగతి గదిలో నేర్చుకున్నటువంటి విషయాలను అనునిత్యం సాధన చేయాలని,పట్టు సాధించాలన్నారు. పోటీ పరీక్షలకు సైతం హాజరై ఉత్తమంగా నిలవచ్చని చెప్పారు..ప్రతి విద్యార్థి తప్పనిసరిగా విషయాలను సాధన చేస్తూ పోటీ పరీక్షల్లో విజయం సులభంగా సాధించాలని తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు...

చిగురుమామిడి ఠాణాకు ఎస్సై లేడు

ఎస్సై బదిలీ అయి వారం అయింది ?

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిగురుమామిడి పోలీస్ స్టేషన్ కు గత వారం రోజులుగా ఎస్సై లేకపోవడంతో మండల వ్యాప్తంగా శాఖపర ఇబ్బందులు తలెత్తుతున్నట్లు తెలుస్తోంది. ఇక్కడ పనిచేసిన పృథ్వీధర్ గౌడ్ గత వారం? రోజుల కింద బదిలీ అయిన విషయం తెలిసిందే. అప్పటినుండి ఇప్పటివరకు నూతన ఎస్సై పోస్టింగ్ చిగురుమామిడికి ఇవ్వకపోవడంపై సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఎస్సై తో పాటుగా ఏఎస్సై సీటు కూడా ఖాళీగానే ఉంది. గతంలో ఏఎస్సైగా పనిచేసిన వీర తిరుపతి ఇటీవలే ఎస్సైగా ప్రమోషన్ పొంది బదిలీ అయిన విషయం విధితమే. అయితే అప్పటి నుండి ఈ ఠాణాకు నేటి వరకు కొత్త పోస్టింగ్స్ ఇవ్వక పోవడంపై అనేక సందేహాలు వ్యక్తం అవుతున్న నేపథ్యంలో శాఖ పరంగా బదిలీలపై నెలకొన్న జాప్యం వెనుక గల కారణాలు తెలియడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. మండలంలోని 17 గ్రామాలను అనుక్షణం శాంతిభద్రతల పరిరక్షణ కోసం పనిచేయవలసిన పోలీస్ శాఖలో ఖాళీగా ఉన్న ఎస్సై, ఏఎస్సై పోస్టులను వెంటనే భర్తీ చేయాలని శాంతి భద్రతలకు ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని చిగురుమామిడి మండల ప్రజలు కోరుతున్నారు. పోస్టింగ్స్ ఇవ్వకుండా నెలకొన్న జాప్యం పై అనేక గుసగుసలు వినిపిస్తున్నాయి. ఎస్సై పోస్టింగ్ పై కమ్ముకున్న నీలి నీడలు త్వరగా తొలిగి పోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.



నిండు జీవితానికి.. రెండు చుక్కలు..

పిల్లల భవిష్యత్తుకు మనమిచ్చే భరోసా.. నేడే పల్స్ పోలియో..

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:

సమాజం మనకేం ఇచ్చింది..? అనే ప్రశ్నలు కాదు.. తల్లిదండ్రులు జన్మనిస్తే.. పాలించే పాలక ప్రభుత్వాలు నిండ నూరేళ్ల జీవితానికి రెండు చుక్కలు.. అమృత బిందువులుగా అప్పుడే పుట్టిన జీరో నుండి 5సంవత్సరాలలోపు వయస్సు గల చిన్నారులకు విధిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని ప్రతియేట అందిస్తున్న ఈ వరం తల్లిదండ్రులు తమ బిడ్డల భవిష్యత్తు కోసం నేడే మీ సమీపాన ఉన్న పల్స్ పోలియో కేంద్రాలలో రెండు చుక్కలు విధిగా వేయించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పిలుపునిస్తున్నాయి.

రాష్ట్ర ఆరోగ్య శాఖ అధేశాల మేరకు కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రమిశ్రా, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికార యంత్రాంగం, పట్టణాల నుండి పల్లెల వరకు పాఠశాలలు, జనసంద్రం ఉండే ప్రదేశాలు, దేవాలయాలు, ఆర్టిసీ ప్రయాణ ప్రాంగణాలు, రైల్వే స్టేషన్‌లు, గ్రామపంచాయితీలు, పట్టణాలలోని ప్రధాన కూడళ్లలో, పట్టణ, గ్రామ పరిసరాలలో నివసిస్తున్న ఇటుక బట్టిల కార్మికులు, వలస కార్మికులు, రైస్ మిల్లులలో పనిచేస్తున్న కార్మికుల పిల్లలకు, సమస్యాత్మక ప్రదేశాలలో నివసిస్తున్న పిల్లలను గుర్తించి పోలియో చుక్కలు వేయడానికి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా మోబైల్ టీంలను ఏర్పాటు చేసినట్లు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు. 28వ తేది ఆదివారం ఉదయం తల్లిదండ్రులు విధిగా తమ చిన్నారులకు రెండు పోలియో చుక్కలు వేయించాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. మీ మీ ప్రాంతాల పోలియో బూత్‌లకు చిన్నారులను తీసుకెళ్లండి. ఇప్పటికి టీకాలు వేయించిన, ఈ రెండు చుక్కలు తప్పవని అధికారులు వెల్లడించారు. చిన్నారులను తీసుకుని పోలియో చుక్కల బూత్‌లకు వెళ్లకపోతే వైద్య సిబ్బంది మీ ఇండ్ల వద్దకు వస్తారని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు వెల్లడించారు. చిన్నారులకు భవిష్యత్తులో అంగవైకల్యం రాకుండా విధిగా పోలీయో చుక్కలు వేద్దామంటూ జిల్లా అధికారులు వైద్య సిబ్బందిని ఆధేశించారు. ఈరోజు వేయించే రెండు చుక్కలు ప్రతి బిడ్డ జీవితానికి నిండ నూరేళ్ల రక్షణగా నిలుస్తుందని, మీ బిడ్డల భవిష్యత్తు మీ చేతిలోనే ఉందని, జిల్లా కలెక్టర్ చిత్రమిశ్రా పిలుపునిచ్చారు. ఈ పల్స్ పోలియో కార్యక్రమానికి ప్రభుత్వ వైద్య శాఖతో పాటు ఇతర శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, సామాజిక కార్యకర్తలు పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి స్వచ్ఛందంగా తరలివస్తున్నారు. శనివారం సాయంత్రానికి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా వేలాది పల్స్ పోలియో కేంద్రాలను జిల్లా అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేసారు. చిన్నారుల భవిష్యత్తుకు వారి నిండు నూరేళ్ల జీవితానికి మనమంత ఆ రెండు చుక్కలు వారి గొంతులో వేయడానికి ముందుకు సాగుదాం. పల్స్ పోలియో కార్యక్రమానికి జిల్లాలోని అన్ని ఆరోగ్య కేంద్రాలు, గ్రామపంచాయితీలు, మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పోరేషన్లు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అన్ని విధాల ఏర్పాట్లు చేసారు.



ఓటర్ల సమగ్ర సవరణపై నిరంతర నిఘా ఉంచాలి

-- హుజురాబాద్ సమావేశంలో ఆంటోనీ రెడ్డి

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో బీజేపీ కార్యకర్తలు ఎంతో అప్రమత్తంగా వ్యవహరించాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆంటోనీ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం హుజురాబాద్ పట్టణంలో నిర్వహించిన బీజేపీ కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి ఓటు అత్యంత విలువైనదని గుర్తుచేసిన ఆయన, భారత ఎన్నికల సంఘం చేపట్టిన ఈ సవరణ ప్రక్రియలో నాయకులంతా బాధ్యతాయుతంగా భాగస్వాములు కావాలని కోరారు.

ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. క్షేత్రస్థాయికి వెళ్లి కొత్త ఓటరు నమోదు, చిరునామా మార్పులు, తప్పుల సవరణ వంటి అంశాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని కార్యకర్తలకు సూచించారు. బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) ఇంటింటికీ వచ్చి చేసే వెరిఫికేషన్ ప్రక్రియను పార్టీ శ్రేణులు నిరంతరం పర్యవేక్షించాలని, అర్హులైన ఏ ఒక్కరి ఓటు కూడా జాబితా నుండి తొలగించబడకుండా గట్టి నిఘా ఉంచాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సదస్సులో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పుప్పాల రఘు, జిల్లా కార్యదర్శి నరసింహా రాజు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు గుర్రాల నిర్మల రెడ్డి, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్, పార్టీ ప్రతినిధులు తూర్పాటి రాజు, కొండల్ రెడ్డి, కొలగాని రాజు, బైరెడ్డి రమణారెడ్డి, రమేష్, బత్తిని నరేష్, ర్యాకం శ్రీనివాస్, వొడ్నాల విజయ్, నీలం రవీందర్ తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



నా అవసరాల కోసమే భూమి అమ్ముకుంటున్నా

-- రాంపూర్ గ్రామస్థుడు అంబాజీ

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

తనకు వారసత్వంగా వచ్చిన భూమిని వ్యక్తిగత అవసరాలు, అప్పులు తీర్చుకోవడం కోసమే విక్రయిస్తున్నానని, దీనిపై కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన అంబాజీ స్పష్టం చేశారు. శనివారం హుజురాబాద్ ప్రెస్ క్లబ్‌లో కొనుగోలుదారుడు నానాజీతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడుతూ... తనకు తోబుట్టువులు ఎవరూ లేరని, తన భూమిని కాజేయాలనే కుట్రతోనే రాజ్ కమల్, ఆయన తల్లి పద్మలు తప్పుడు ఆరోపణలు చేస్తూ, ఆత్మహత్యాయత్నానికి పాల్పడుతూ తనను బదనాం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో రాజ్ కమల్ 3 గుంటల భూమి కొంటానని చెప్పి తన పాస్ పుస్తకం తీసుకువెళ్లి తిరిగి ఇవ్వడం లేదని, ఈ విషయమై అప్పట్లోనే సీపీ కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తప్పుడు ఆరోపణలతో తనను, కొనుగోలుదారుడిని, అలాగే అధికారులను ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఈ వ్యవహారంపై అధికారులు పూర్తి స్థాయిలో విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని అంబాజీ కోరారు.



29న శ్రీ విశ్వేశ్వర ఆలయంలో వరుణ పాశుపత మహా అభిషేకం...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

జమ్మికుంట పట్టణంలోని శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం (బొమ్మల గుడి)లో సోమవారం ఈనెల 29న ఉదయం 6 గంటలకు వరుణ పాశుపత మహా అభిషేకము జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) పర్యవేక్షణలో అన్నపూర్ణ సేవా సేవా సమితి ఆధ్వర్యంలో భవాని భజన మండలి సహకారంతో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేసి ఆలయ ప్రధాన అర్చకులు మండలేముల వేణుగోపాల్ శర్మ చేతుల మీదుగా తీర్థప్రసాదాలు స్వీకరించి అన్నపూర్ణ సేవా సమితి వారి ఆధ్వర్యంలో జరుగు అన్నప్రసాద వితరణలో పాల్గుంచుకొని అన్నపూర్ణ సమేత శ్రీ విశ్వేశ్వర స్వామి దీవెనలు పొందాలని కోరారు.





పి.ఎం.శ్రీ మోడల్ స్కూల్‌లో స్పాట్ అడ్మిషన్లు: చదువు కోసం సువర్ణావకాశం

ప్రభాతవార్త:కమలాపూర్:

కమలాపూర్ మండల కేంద్రంలోని పి.ఎం.శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో 20262027 విద్యా సంవత్సరానికి గాను ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయడానికి ప్రత్యేకంగా స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ జి. అనిత వెల్లడించారు.ఈ నెల 29వ తేదీ, 30వ తేదీల్లో ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల పదిహేను నిమిషాల వరకు పాఠశాల ఆవరణలో ఈ ప్రవేశాల ప్రక్రియ కొనసాగుతుంది. నాణ్యమైన విద్యను అభిలషించే గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఇది చక్కని అవకాశమని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.ఆసక్తిగల విద్యార్థులు ఆధార్, టీసీ, కులఆదాయ ధ్రువపత్రాలు, ఫోటోలతో నేరుగా పాఠశాలకు వచ్చి ప్రవేశం పొందవచ్చు అని ప్రిన్సిపాల్ అనిత తెలిపారు.



పోచమ్మ గుడి నిర్మాణానికి భూమి పూజ.....

గ్రామస్థుల సుభిక్షం కోసం.....

తహసిల్దార్ ను సన్మానించిన ప్రజా ప్రతినిధులు.

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలము రామకృష్ణాపూర్ గ్రామం లో పోచమ్మ గుడికి ఆ గ్రామ సర్పంచ్ దూడపాక శ్రీవేణి రాజు,భూ దాత,నిర్మాణదాత ఆ గ్రామ ఉప సర్పంచ్ మేకల మహిపాల్ రెడ్డి లు పంచాయితీ పాలక వర్గం,వివిధ గ్రామాల కాంగ్రెస్ నేతలు ,గ్రామస్థుల సమక్షంలో భూమి పూజ చేశారు. గత సంవత్సరం పంచాయితీ ఎన్నికల్లో ప్రస్తుత ఉప సర్పంచ్ మహిపాల్ రెడ్డి నన్ను ఉప సర్పంచ్ అవకాశం ఇస్తే గ్రామములో భూమి ఇవ్వడంతో పాటు ఇండియా నిర్మించి ఇస్తానని ఇచ్చిన వాగ్దానం మేరకు ఈ గుడికి వేద పండితుడు గూడ జగదీశ్వర శర్మ వేద మంత్రోచరణ ల మధ్య గ్రామస్థుల



సమక్షంలో భూమి చేయడం జరిగింది.....తహశీల్దార్ కు సన్మానం.....మండలములోని రామకృష్ణ పూర్ గ్రామానికి ఓటరు నమోదు కార్యక్రమానికి విచ్చేసిన తహసిల్దార్ ముద్దసాని రమేష్ ను సర్పంచ్ ఆహ్వానించగా భూమి పూజ లో పాల్గొనగా ,అతని కి సర్పంచ్, ఉప సర్పంచ్ మహిపాల్ రెడ్డి శాలువాతో సన్మానించారు. గ్రామస్థుల సుభిక్షం కోసం.... .గ్రామాల్లో పోచమ్మ ఆలయాలు,గుడ్లు గ్రామస్తు ల సుభిక్షం కోసం నిర్మించు కొంటారని వివరించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎక్కేటి రఘుపాల్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ ప్రభాకర్,మాజీ విందో చైర్మన్ గంగాడి తిరుపతి రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు సాహెబ్ హుస్సేన్,మాజీ సర్పంచ్ మేకల సమ్మి రెడ్డి తో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

నేడు పల్స్ పోలియో.

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలము లో నీ 20 గ్రామాల్లో ,1244 మంది పిల్లలకు ఆదివారం పల్స్ పోలియో కార్య క్రమం నిర్వహించబడుతుంది చల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు సంతోష్ కుమార్ శనివారం తెలిపారు.ప్రతి గ్రామములో పోలియో బూత్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పుట్టిన పిల్లల నుండి 5 సంవత్సరాల పిల్లల కి పోలియో చుక్కలు వేయించాలన్నారు.దీన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

గడువులోగా ఓటరు ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ పూర్తి చేయాలి

పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశం

ప్రగతి నగర్‌లో ఎస్ ఐ ఆర్ ఓటరు నమోదు ప్రక్రియ పరిశీలన

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



3వ తేదీలోపు జిల్లాలోని ప్రతి అర్హ ఓటరికీ ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీని వంద శాతం పూర్తి చేయాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. శనివారం పెద్దపల్లి పట్టణంలోని 4వ వార్డు ప్రగతి నగర్‌లో కొనసాగుతున్న ఎసఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ఓటరు నమోదు ఆన్‌లైన్ ప్రక్రియను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఫారాల పంపిణీ, ఆన్‌లైన్ నమోదు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోపు ప్రతి అర్హ ఓటరికీ ఎన్యూమరేషన్ ఫారాలు అందేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఈ ప్రక్రియలో గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ కార్యదర్శులు, పట్టణ ప్రాంతాల్లో బిల్ కలెక్టర్లు, వార్డు అధికారులు బీఎల్‌వోలకు పూర్తి స్థాయిలో సహకరిస్తూ పంపిణీని వేగవంతం చేయాలని సూచించారు. ప్రతి ఓటరికీ రెండు ఎన్యూమరేషన్ ఫారాలు అందించాలని, అందులో ఒక ఫారాన్ని ఓటరు వివరాలతో నింపి స్వీకరించి, రెండో ఫారంపై స్వీకరణ ధృవీకరణ చేసి రసీదుగా ఓటరికీ తిరిగి అందజేయాలని స్పష్టం చేశారు. ఎసఐఆర్ కార్యక్రమంలో ఎలాంటి నిరక్ష్యాన్లికి తావులేకుండా ప్రతి ఇంటికి చేరుకొని పారదర్శకంగా ప్రక్రియను ముగించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి తహసీల్దార్ రాజయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

యువతకు ఛత్రపతి శివాజీ మహారాజ్ ఆశయాలు ఆదర్శం

ఛత్రపతి యువసేన ఆధ్వర్యంలో

హిందూ సామ్రాజ్య దినోత్సవ వేడుకలు

ఘనంగా శివాజీ మహారాజ్ పట్టాభిషేక మహోత్సవం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ఛత్రపతి శ్రీ శివాజీ మహారాజ్ ధైర్యసాహసాలు, దేశభక్తి, ధర్మ పరిరక్షణ నేటి యువతకు ఆదర్శమని ఛత్రపతి యువసేన వ్యవస్థాపకులు శివంగారి సతీష్ కుమార్, జడల సురేందర్ అన్నారు. శనివారం శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ పట్టాభిషేక మహోత్సవాన్ని పురస్కరించుకుని, ఛత్రపతి యువసేన ఆధ్వర్యంలో పెద్దపల్లి పట్టణంలోని సిరి ఫంక్షన్ హాల్లో హిందూ సామ్రాజ్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలువురు ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, శివాజీ అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా శివంగారి సతీష్ కుమార్ మాట్లాడుతూ, యువత శివాజీ మహారాజ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజ సేవ, జాతీయ భావన, క్రమశిక్షణతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. వక్తలు శివాజీ మహారాజ్ హిందూ స్వరాజ్య స్థాపనా కోసం చేసిన కృషి, రాజనీతిజ్ఞత, పరిపాలనా దూరదృష్టిని గుర్తుచేశారు. ఆయన చూపిన మార్గంలో నడవడం ద్వారానే సమాజంలో ఐక్యత, దేశభక్తి బలోపేతం అవుతాయని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ప్రత్యేక సాంస్కృతిక, స్ఫూర్తిదాయక కార్యక్రమాలు నిర్వహించి అతిథులను సన్మానించారు. కార్యక్రమంలో 15వ వార్డు కౌన్సిలర్ పెండ్లర్ల రాకేష్, హన్మంతునిపేట ఉపసర్పంచ్ మేకల కుమార్ యాదవ్, శివంగారి రాజేష్ కుమార్, రాధాస్వామి, రాజేం, మహంత్ కృష్ణ, చంద్రశేఖర్, భూత్కూరి రాజేష్, మనుక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వరి, పత్తికి ప్రత్యామ్నాయంగా కూరగాయల సాగుతోనే రైతులకు భరోసా

పెద్దపల్లి మండల ఉద్యానవన విస్తరణ అధికారి బి. రాము

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:



సాంప్రదాయ పంటలకు ప్రత్యామ్నాయంగా మార్కెట్ డిమాండ్ ఉన్న కూరగాయల పంటలను సాగు చేయడం ద్వారానే రైతులు అధిక లాభాలు గడించవచ్చని పెద్దపల్లి మండల ఉద్యానవన విస్తరణ అధికారి బి. రాము సూచించారు. శనివారం పెద్దపల్లి మండల పరిధిలోని అప్పన్నపేట, అందుగులపల్లి, దేవునిపల్లి, రాఘవాపూర్ గ్రామ శివార్లలో సాగవుతున్న కూరగాయల తోటలను ఆయన క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా పంట మార్పిడి విధానం, ప్రత్యామ్నాయ పంటల సాగు యాజమాన్య పద్ధతులపై రైతులకు పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ సందర్భంగా బి. రాము మాట్లాడుతూ.. రైతులు నిరంతరం వరి, పత్తి, మొక్కజొన్న వంటి ఒకే రకమైన పంటలు వేయకుండా పంట మార్పిడి చేపట్టాలన్నారు. ప్రత్యామ్నాయంగా కూరగాయలు, పండ్ల తోటలు, పామాయిల్ తోటల సాగు వైపు మొగ్గు చూపాలని కోరారు. పంట మార్పిడి ద్వారా భూసారం పెరగడమే కాకుండా రైతులకు అదనపు ఆదాయ మార్గాలు ఏర్పడతాయన్నారు. బోర్ల కింద, బావుల కింద నీటి వృథాను అరికట్టేందుకు డ్రిప్ (బిందు సేద్యం) పద్ధతిని అవలంబిస్తూ ఉద్యాన పంటలను సాగు చేయాలన్నారు. ప్రస్తుతం కూరగాయల నారు అయిన టమాట, మిర్చి, వంకాయ మొక్కలు 100 శాతం సబ్సిడీతో అందుబాటులో ఉన్నాయని, రైతులు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఆధునిక వ్యవసాయంలో భాగమైన మేలైన మల్చింగ్ పద్ధతిని ఉపయోగించి కూరగాయలు సాగు చేస్తే తెగుళ్ల ఉధృతి తగ్గి నాణ్యమైన దిగుబడి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డ్రిప్ కంపెనీ డీసీవో మనోహర్ తో పాటు స్థానిక కూరగాయల సాగు రైతులు లింగయ్య, నాగరాజు, నరేందర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలుంటే న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలి

జడ్జి భవాని..

బాలసదన్, వృద్ధాశ్రమాన్ని సందర్శించిన జడ్జి

స్టాక్ రిజిస్టర్లు, పిల్లలకు అందిస్తున్న ఆహార మెనూను పరిశీలన

సుల్తానాబాద్, ప్రభాతవార్త: పెద్దపెల్లి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, జడ్జి వంగర భవాని శనివారం సుల్తానాబాద్ పట్టణంలోని నూతనంగా నిర్మించిన బాలసదన్, వృద్ధాశ్రమం, మానసిక వికలాంగుల పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా బాలసదన్‌లో స్టాక్ రిజిస్టర్లు, పిల్లలకు అందిస్తున్న ఆహార మెనూను క్షుణ్ణంగా పరిశీలించారు. చిన్నారులకు నాణ్యమైన ఆహారం, పరిశుభ్రమైన వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు.అనంతరం వృద్ధాశ్రమంలో వృద్ధులతో మాట్లాడి అక్కడి నిర్వహణ, వసతులపై ఆరా తీశారు. ఏవైనా సమస్యలు ఎదురైతే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ లేదా జిల్లా సంక్షేమ శాఖ అధికారులకు వెంటనే సమాచారం అందించాలని సూచించారు. సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే మానసిక వికలాంగుల పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయుల బోధన విధానాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు



పెద్దపల్లి వార్త



తేలుకుంట రైతు వేదికలో విత్తన మేళా



జూలపల్లి,ప్రభాతవార్త: జూలపల్లి మండలం తేలుకుంట గ్రామంలో శనివారం రైతు వేదిక నందు "రైతు వేదికలలో విత్తన మేళా " కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారిణి టి .ప్రత్యూష నిర్వహించారు.ఈ సందర్భంగా ఏవో ప్రత్యూష మాట్లాడుతూ యూరియా బుకింగ్ విధానం ,ఎల్ నినో ప్రభావం వల్ల కలిగే వాతావరణ మార్పులను దృష్టిలో ఉంచుకొని రైతులు ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపాలని సూచించారు.అదేవిధంగా కొత్తగా పాస్ బుక్ వచ్చిన రైతులు రైతుబరోస కోసం తమ తమ క్లస్టర్ పరిధిలోని ఏఈవో దగ్గర భూమి పట్టాదారు పాస్ పుస్తకం ఆధార్ కార్డు,బ్యాంక్ ఖాతా బుక్ వివరాలు అందచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం ప్రకటించిన 7 సన్న వడ్ల బోనస్ రకాలను రైతులకు పంపిణీ చేయడం జరిగింది. తేలుకుంట సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్,పెద్దాపూర్ సర్పంచ్ తొగరు శ్రీనివాస్,తేలుకుంట ఉప సర్పంచ్ దావు సంపత్ రెడ్డి, తేలుకుంట గ్రామ పాలకవర్గ సభ్యులు,ఏఈఓ జి. కిరణ్మయి,రైతులు మారం రామయ్య ,నేవూరి మల్లేశం,రాము,పిల్లి భూమయ్య,డీల్లరు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ అక్రిడిటేషన్ కమిటీలలో ఇతర వర్గాల ఆధిపత్యం చెల్లదు

తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్

వ్యవస్థాపకుడు ఆరెల్లి మల్లేష్

దళిత, గిరిజన విలేకరుల హక్కుల సాధనకై హైదరాబాద్‌లో

జూన్ 29న భారీ ముట్టడి

పెద్దపల్లిలో తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా కమిటీ సమావేశం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



రాష్ట్రంలో జర్నలిస్టుల అక్రిడిటేషన్ కమిటీలలో ఇతర సామాజిక వర్గాల ఆధిపత్యాన్ని కొనసాగిస్తూ దళిత, గిరిజన జర్నలి స్టులను తొక్కేయాలని చూస్తే ఊరుకునేది లేదని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు ఆరెల్లి మల్లేష్ హెచ్చరించారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన సంఘం జిల్లా సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. దళిత, గిరిజన జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల రక్షణ కోసం ఈనెల 29న హైదరాబాద్‌లోని ఐ అండ్ పీఆర్ కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడించనున్నట్లు వెల్లడించారు. ఈ ఆందోళనను విజయవంతం చేయడానికి అన్ని మండలాల ప్రతినిధులు తరలిరావాలన్నారు. గత ప్రభుత్వం నుండి ఇప్పటి వరకు దళిత, గిరిజన విలేకరులకు కార్డుల పంపిణీలో తీవ్ర అన్యాయం జరుగుతోందని, క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఎస్సీ, ఎస్టీ ప్రతినిధులను కుల వివక్షతో పక్కన పెడుతున్నారని ఆరోపించారు. ఈ వివక్షతను అడ్డుకోవడానికి జిల్లాలు, మండలాల నుండి సామాజిక శక్తులు, జర్నలిస్టులు కదలిరావాలన్నారు. అక్రిడిటేషన్ కమిటీలలో ఎస్సీ, ఎస్టీలకు ప్రాతినిధ్యం కల్పించడంతో పాటు, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల్లో చదువుతున్న దళిత, గిరిజన జర్నలిస్టుల పిల్లలకు 100 శాతం విద్యా రాయితీలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ హక్కుల సాధన కోసం జరగబోయే ఆందోళనకు దళిత, గిరిజన సంఘాలు పూర్తి మద్దతు ఇచ్చి విజయవంతం చేయాలని ఆరెల్లి మల్లేష్ కోరారు. దళిత విలేకరుల సమస్యలపై రాజీలేని పోరాటాలు చేస్తామని, కమిషనర్ ఆఫీస్ ముట్టడి ద్వారా ప్రభుత్వానికి దళిత జర్నలిస్టుల సత్తా చాటతామని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఈదునూరి జైపాల్, అవునూరి సంపత్, మాచర్ల వంచి కృష్ణ, రేవెల్లి తిరుపతి పాల్గొన్నారు.

వర్షాల కోసం ఎదురుచూపులు ప్రత్యామ్నాయ పంటలే శరణ్యం

మార్కెట్ చైర్మన్ కోత్తూరి మహేష్

చొప్పదండి,ప్రభాతవార్త:



నైరుతి రుతుపవనాలు ఆలస్యం కావడంతో పాటు ఎల్ నినో ప్రభావంతో రైతులు ఆందోళన చెందవద్దని, ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లాలని చొప్పదండి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తురి మహేష్ సూచించారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహేష్ మాట్లాడుతూ, వారం రోజులు ఆలస్యంగా ఈనెల 6న రాష్ట్రాన్ని తాకిన రుతుపవనాలు సరిహద్దు దాటి చురుకుగా ముందుకు కదలకపోవడంతోపొలాలుమండిపోతున్నాయన్నార ు. మృగశిర కార్తె ప్రవేశించి పదిరోజులు గడిచినా వర్షాలు కురవక 43 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని, ఇది రోహిణి కార్తె ఎండలను తలపిస్తోందన్నారు.ఈసారి ఎల్ నినో ప్రభావం బలంగా ఉండటంతో చొప్పదండి మండలంలో సాధారణ వర్షపాతం కంటే తక్కువ వర్షపాతమే నమోదయ్యే అవకాశం ఉందన్నారు. ప్రతి వర్షాకాలం జిల్లాలో వేల ఎకరాల్లో వరి, వేల ఎకరాల్లో పత్తి సాగు చేస్తారని, ఈసారి కరువు సంకేతాలతో పంటల ప్రణాళిక మార్చాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. చొప్పదండి మండల రైతన్నలు ఈసారి వరి స్థానంలో కంది, పెసర, మినుములు, సజ్జలు, రాగులు, నువ్వులు, జొన్నలు, వంటి చిరుధాన్యాలు సాగు చేయాలని, వ్యవసాయ శాఖ ద్వారా సూచిస్తున్నామన్నారు . మొక్కజొన్నతో తయారయ్యే ఉత్పత్తుల పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహిస్తామని చెప్పారు.

అవగాహన సదస్సులు రైతులను చైతన్యవంతం చేసేందుకు గ్రామాల వారీగా సమావేశాలు ఏర్పాటు చేసి, నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచుతామని తెలిపారు. వాతావరణ అంచనాలను ఎప్పటికప్పుడు వివరిస్తామన్నారు.యూరియా కృత్రిమ కొరత సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, పీఏసీఎస్‌లలో యూరియా అమ్మకాలు జరుపుతామని తెలిపారు.

ఉద్యమకారుల భూ పోరాట పోస్టర్ ఆవిష్కరణ



చొప్పదండి,ప్రభాతవార్త:

జూలై 2 తేదీన జరిగే ఉద్యమకారుల భూ పోరాట పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం తెలంగాణ రక్షణ సేన చొప్పదండి నియోజకవర్గం ఇంచార్జ్ మేకల తిరుపతి తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర చైర్మన్ భో గేపద్మ ఆధ్వర్యంలో చొప్పదండి నియోజవర్గంలో తెలంగాణ ఉద్యమకారుల పోస్టర్ ను శనివారం రిలీజ్ చేశారు. ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ జూలై 2 తేదీన హైదరాబాదులోని ఉప్పల్ భాగ్యత్ జరిగే ఉద్యమకారుల భూ పోరాట జరుగుతుందని తెలంగాణ రక్షణ సేన తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కల్వకుంట్ల కవితక్క ఉద్యమకారులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన గుండేటి తిరుపతి, పిట్టల సతీష్, జె ఎస్ నాయకులు పోతు కనకయ్య, బుస రవీందర్, చామనపల్లి చంద్రశేఖర్, సయ్యద్ రజాక్, అవుదుర్తి కళావతి, దేవ అనసూర్య, అవుదుర్తి శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు

రైతు భరోసా కు దరఖాస్తు చేసుకోండి

మల్యాల /ప్రభాత వార్త

తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా పథకం ద్వారా పెట్టుబడి సాయం పొందుటకుగాను అర్హులైన రైతులు దరఖాస్తులను చేసుకోవచ్చని మల్యాల మండల వ్యవసాయ అధికారి చంద్ర దీపక్ తెలిపారు, 15 జూన్ 2026 వరకు కొత్త పట్టా పాస్ బుక్ పొందిన రైతులు, ఇప్పటివరకు రైతు భరోసా వద్దని ఆర్హత కలిగిన రైతులు రైతు భరోసా దరఖాస్తు ఫారం, పట్టా పాసుబుక్కు, బ్యాంకు ఖాతా వివరాలు ,ఆధార్ జిరాక్స్ ప్రతులతో ఈనెల 30లోగా సమీప ఏఈఓ లేదా మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో అందజేయాలని ఆయన కోరారు,

మల్యాల సిఐ గా బాధ్యతలు చేపట్టిన మాదాసు

మల్యాల/ ప్రభాతవార్త



మల్యాల పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నీలం రవి బదిలీ అయ్యారు, ఆయన స్థానంలో రామగుండం టాస్క్ ఫోర్స్ సి ఐ మాదాసు రాజ్ కుమార్ నియమితులయ్యారు, శనివారం ఈ మేరకు రాజ్ కుమార్ మల్యాల లో సిఐ గా బాధ్యతలను చేపట్టారు, అంతకు ముందు ఆయన ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం లో శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు , ఇదిలా ఉండగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీఐ రాజ్ కుమార్ ను మల్యాల ఎస్ఐ సందీప్, కొడిమ్యాల ఎస్ఐ నరేష్ కుమార్ లు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు,

జాతీయ పల్స్ పోలియోను విజయవంతం చేయండి

చొప్పదండి,ప్రభాతవార్త:



జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని గ్రామాలలో ఆదివారం రోజున 0 నుండి 5 సంవత్సరంల వయసులోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని మండల వైద్యాధికారి కీర్తన తెలిపారు. కావున తల్లిదండ్రులు ఆదివారం రోజున తమ సమీప పోలియో కేంద్రాల (ఆరోగ్య కేంద్రాలు, అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, కమిటీ హాల్) వద్దకు పిల్లలను తప్పనిసరిగా తీసుకురావాల్సిందిగా కోరారు. ఇందుకోసమై 12 పల్స్ పోలియో కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగినది. కావున ప్రజలందరూ సహకరిస్తూ పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయాలని కీర్తన కోరారు.

పోలియో చుక్కలు వేయించాలి:

్ధిజగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

పోలియో మహమ్మారిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రజలందరూ భాగస్వాములు కావాలని జగిత్యాల జిల్లా ఉప వైద్యాధికారి డా. ముస్కు జైపాల్ రెడ్డి తెలిపారు. ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని , ఆదివారం జిల్లాలోని అర్హులైన చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పోలియో చుక్కలు పూర్తిగా సురక్షితమైనవని, చిన్నారులను పోలియో వ్యాధి నుంచి రక్షించడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఒక్క చిన్నారి కూడా పోలియో బారిన పడకుండా చూడడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను సమీప పోలియో కేంద్రాలకు తీసుకెళ్లి చుక్కలు వేయించాలని కోరారు. "పోలియో అంతం... ఆరోగ్యకరమైన రేపటి కోసం" అనే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు తోడ్పడాలని జైపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

పలు కోర్సులపై దరఖాస్తులకు ఆహ్వానం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పారిశ్రామిక శిక్షణ సంస్థలు,అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లలో 202627 విద్యా సంవత్సరానికి ఆగస్టు సెషన్స్ ప్రవేశాల కొరకు మొదటి విడత ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైంది.ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 30వ తేదీ లోపు ఆన్‌లైన్ ద్వారా తమ దరఖాస్తులను సమర్పించుకోవచ్చని జగిత్యాల ప్రభుత్వ ఐటిఐ,ఏటీసీ ప్రిన్సిపాల్ కన్వీనర్ జి. రవీందర్ తెలిపారు.పదో తరగతి ఉత్తీర్ణులై,2026 ఆగస్టు 1వ తేదీ నాటికి 14 సంవత్సరాల వయస్సు నిండిన అభ్యర్థులు ఈ ప్రవేశాలకు అర్హులని,గరిష్ట వయోపరిమితి ఏదీ లేదని ఆయన స్పష్టం చేశారు.అర్హత గల అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ ద్వారా అప్లికేషన్ వెరిఫికేషన్ కొరకు వంద రూపాయల ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. దరఖాస్తు సమయంలో అభ్యర్థులు తమ ఒరిజినల్ ఎస్ఎస్సి మెమో,కుల ధ్రువీకరణ పత్రం,ఆధార్ కార్డ్, బోనఫైడ్,టీసీ తదితర ధ్రువీకరణ పత్రాలను స్కాన్ చేసి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. రిజిస్ట్రేషన్ సమయంలో ఇచ్చే తమ సొంత మొబైల్ నెంబర్, ఈమెయిల్ ఐడిలను కోర్సు పూర్తయ్యేంత వరకు ఎట్టి పరిస్థితుల్లోనూ మార్చరాదని సూచించారు.ఇతర పూర్తి వివరాల కొరకు 8500463301, 8500463313, 9666222621 నంబర్లలో సంప్రదించవచ్చని ఆయన తెలిపారు.

చొప్పదండి వార్త



పిచ్చి మొక్కలతో నిండిన దారిని బాగు చేయించిన సర్పంచ్ మల్లేశం

మల్యాల/ ప్రభాతవార్త



మల్యాల మండలంలోని గొల్లపల్లిలో పోతారం వెళ్లే దారిలో దుర్గమ్మ గుడి నుండి రైల్వే గేట్ వరకు దట్టంగా పెరిగిన పిచ్చి మొక్కలను గొల్లపల్లి సర్పంచ్ గడ్డం నడిపి మల్లేశం జెసిబి బ్లేడ్ ట్రాక్టర్ సహాయంతో తొలగింపజేశారు, ఈ మార్గంలో ఇరువైపులా పిచ్చి మొక్కలు పెరిగి గారికి అడ్డంగా రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగి ప్రజలు ఇబ్బందులు పడుతుండగా గొల్లపల్లి పోతారం రెండు గ్రామాల మధ్య రవాణా సంబంధాలను మెరుగుపరిచేందుకు సర్పంచ్ నడిపి మల్లేశం సుమారు రెండు కిలోమీటర్లు ఉన్న ఈ దారిని తిరిగి రాకపోకలకు సిద్ధం చేశారు, కాగా, నిలిచిపోయిన దారిలో చెట్లను తొలగించి ఈ మార్గాన్ని ప్రజలకు సౌకర్యవంతంగా సర్పంచ్ మల్లేశం అందుబాటులోకి తీసుకురావడం పట్ల గ్రామస్తులు హర్ష వ్యక్తం చేస్తున్నారు,

ఇంటెన్సివ్ రివిజన్ సర్వేను ఆకస్మిక తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్ ఫారాలు



చొప్పదండి,ప్రభాతవార్త:

ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ డోర్‌టుడోర్ సర్వేలో భాగంగా శనివారం అసిస్టెంట్ కలెక్టర్ స్థానిక సంస్థల అశ్వినీ తానాజీ వాకాడే ఆకస్మిక తనికి చేసారు. బూత్ లెవల్ అధికారులు ప్రతి ఇంటికీ తిరిగి ఓటర్ల వివరాలను సేకరిస్తారు. మరణించిన, వలస వెళ్లిన డూప్లికేట్ ఓట్లను తొలగించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ఈ సర్వే యొక్క ప్రధాన ఉద్దేశ్యం. సర్వే తెలంగాణాలో ఈ ఇంటింటి సర్వే కొనసాగుతోంది. బూత్ లెవల్ అధికారులు మీ ఇంటికి వచ్చి మీ వివరాలు, ఫొటో, ఓటరు నమోదు ఫారాలను పరిశీలిస్తారు. ఎన్యూమరేషన్ ఫారాలు ఈనెల 30 వరకు పూర్తిచేయాలని తహసీల్దార్ పి. నవీన్ కుమార్ తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఎం పి డి ఒ వేణుగోపాలరావు, ఎం పి ఒ రాజగోపాల్ రెడ్డి, గిర్దావర్ త్రిపాల్ సింగ్, అధికారి, పంచాయతీ కార్యదర్శి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

చొప్పదండి గురుకుల పాఠశాలలో ఇంటర్ సైన్స్ వింగ్ అడ్మిషన్లు ప్రారంభించాలి

చొప్పదండి,ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణ సమీపం లోని కొలిమికుంట గురుకుల పాఠశాలలో హాస్టల్ వసతి లేదనే కారణం తో నిలుపుదల చేసిన ఎంపీసీ బైపీసీ సెక్షన్లలో అడ్మిషన్లు వెంటనే ప్రారంభించాలని ఎంపీటీసీ ఫోరం మాజీ మండల అధ్యక్షులు, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. క్రితం సంవత్సరం కూడా హాస్టల్ వసతి లేదని అడ్మిషన్లు తీసుకోలేదని, సంవత్సరం గడిచినప్పటికి వసతి ఏర్పాటు చేయడం పై కానీ నూతన అడ్మిషన్ల పై కానీ దృష్టి సారించిన నాధుడు లేడని కృష్ణారెడ్డి వాపోయారు. పాలకుల నిర్లక్ష్యం వలన 160 మంది విద్యార్థులు చదువుకునే అవకాశం కోల్పోయారని, కరీంనగర్ జిల్లా కలెక్టర్ సత్వరం స్పందించి గురుకుల పాఠశాల లో ఇంటర్ సైన్స్ విభాగం అడ్మిషన్లు ప్రారంభించ చేయాలని సింగిరెడ్డి బీజేపీ మండల శాఖ అధ్యక్షులు మొగిలి మహేష్, దొంతిసారపు సంపత్ లు డిమాండ్ చేశారు.

ఎస్ఐఆర్‌పై అప్రమత్తంగా ఉండాలి

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు

రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

రుద్రంగి ప్రభాత వార్త :



ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఏఐసీసీ, పీసీసీ పిలుపు మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో బూత్ లెవల్ ఏజెంట్లకు బీఎల్ఏలు నిర్వహించిన అవగాహన సమావేశానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. గతంలో 2002లో చేపట్టిన ఓటరు జాబితా సవరణ కార్యక్రమం తరహాలోనే ప్రస్తుతం ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ కొనసాగుతోందన్నారు. బీఎల్ఏలు అప్రమత్తంగా ఉండి ప్రజలకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ప్రతి ఓటరు తమ ఓటు పేరు బీఎల్ఓల వద్ద ఉన్న ఓటరు జాబితాలో ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు సామాజిక బాధ్యతగా గ్రామాల్లో ప్రజలకు ఓటరు జాబితాపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఎన్నికల సంఘం అనుమానాస్పద లేదా పరిశీలన జాబితాలో చేర్చిన ఓట్లకు సంబంధించి ఆయా ఓటర్లకు బీఎల్ఏలు సమాచారం అందించాలని అన్నారు. ఓటరు జాబితాలో ఏదైనా కారణంతో పేరు లేకపోతే, సంబంధిత దరఖాస్తు ఫారాన్ని నింపి గ్రామ, మండల, జిల్లా స్థాయి అధికారులకు సమర్పించేలా ప్రజలకు మార్గనిర్దేశం చేయాలని సూచించారు. వేములవాడ నియోజకవర్గ పరిధిలో సుమారు 50 వేల ఓట్లు అనమలిష్ జాబితాలో చేర్చడం జరిగిందన్నారు. ఎన్నికల్లో తిరిగినట్లుగా మళ్లి బిఎల్ఎ ఇంటి ఇంటికి తిరిగి ఓట్ల సవరణలో ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని సూచించారు. గల్ఫ్ దేశాలకు వెళ్లిన వారు, విదేశాల్లో చదువుకుంటున్న వారి వివరాలను కుటుంబ సభ్యులు బీఎల్ఏలకు అందించాలని చెప్పారు. అవసరమైతే కుటుంబ



సభ్యులు అఫిడవిట్ రూపంలో సంబంధిత అధికారులకు వివరాలు సమర్పించాలని తెలిపారు. అనేక గ్రామాల్లో ఇప్పటికే 80 శాతానికి పైగా ఓటరు మ్యాపింగ్ పూర్తయిందని తెలిపారు. ఇటీవల నియోజకవర్గ స్థాయిలో బీఎల్ఏలకు శిక్షణ శిబిరాలు కూడా నిర్వహించామని చెప్పారు.బీజేపీ ఓట్ల సవరణ పేరుతో ప్రశ్నించే గొంతుల ఓట్లను తొలగించే కుట్ర చేస్తుంది.బీజేపీ ప్రశ్నించే గొంతులను అణచివేసేందుకు ప్రతిపక్షాలకు చెందిన ఓట్లను తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. బెంగాల్, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో బీజేపీకి నచ్చని వారి ఓట్లను లక్షల సంఖ్యలో తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. తెలంగాణలో కూడా సుమారు 80 లక్షల ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. మొన్నటి తమిళనాడు ఎన్నికలలో మాజీ ముఖ్యమంత్రి స్టాలిన్ స్వంత నియోజకవర్గంలో సుమారు 30 వేల ఓట్లు తొలగించడం వలన వారు ఓడిపోవడం జరిగిందన్నారు. ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ నిరక్ష ్యం చేయకుండా తమ ఓటు జాబితాలో ఉందో లేదో వెంటనే తనిఖీ చేసుకోవాలని, ఓటు హక్కును కాపాడుకోవాలని విప్ పిలుపునిచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరురుద్రంగి మండల పరిధిలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే మొదటి విడతలో సుమారు 250 పై చిలుకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామని మళ్లీ రెండో విడతలో సుమారు 65 పై చిలుకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామన్నారు. మండల పరిషత్ కేంద్రంలో ప్రజా పాలన సమయంలో దరఖాస్తు చేసుకోలేని వారి కోసం నూతనంగా కౌంటర్ లు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని విప్ సూచించారు. ఇండ్ల నిర్మాణం బేస్ మెంట్ దశలో,గోడలు ఉండి స్లాబ్ దశలో ఆగిపోయిన వారికి కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తుందని తెలిపారు. త్వరలోనే అడుగు స్థలం లేని వారికి స్థలం ఇచ్చి ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గండి నారాయణ, ఏఎంసీ చెర్మెన్ చెలుకల తిరుపతి, ఆలయ చెర్మెన్ సామ మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రం గంగనర్సయ్య, మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

చందుర్తి / ప్రభాతవార్త



గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని మండలంలోని తిమ్మాపూర్ గ్రామస్తులు శనివారం వేములవాడలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను కలిశారు. ఈ సందర్భంగా సర్పంచ్ శంకర్ మాట్లాడుతూ గ్రామంలోని మహిళా స్వశక్తి సంఘ భవనం, పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను కలిసి వినతి పత్రం అందజేశారు,ఈ కార్యక్రమంలోఉప సర్పంచ్ హరీష్, నాయకులు దివాకర్, నందగిరి తిరుపతి, రమేష్, కాపిల్ల రాజు, అవునూరి అశోక్, స్వామి, పాల్గొన్నారు.

రవీంద్ర చారి కి ఘన సన్మానం



ఓదెల,ప్రభాతవార్త: తెలంగాణ సాహిత్య అకాడమీ సౌజన్యంతో యు ఆండ్ మీ వినూత్న ప్రయోగంగా మనో వైజ్ఞానిక అంశాలతో శుక్రవారం హైదరాబాద్ రవీంద్ర భారతి ఏసి మినీ హాల్లో నామోజు బాలా చారి ఆధ్వర్యంలో నిర్వహించిన కవి సమ్మేళనం మనశ్శాంతే జీవనకాంతిఖి అనే అంశంపై కవి సమ్మేళనం నిర్వహించారు పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రానికి చెందిన బ్రాహ్మండ్లపల్లి రవీంద్ర చారి మనశ్శాంతి లేని జీవితం మరణంతో సమానం అనే కవిత చదివి వినిపించగా కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీత నందిని సిద్ధారెడ్డి చేతుల మీదుగా ఘనసన్మానం అందుకున్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ వివిధ ప్రాంతాల నుండి సుమారు 150 మంది కవులు కవయిత్రులు పాల్గొన్నారు. డాక్టర్ సి.వీరేందర్, నాగేశ్వరం శంకరం,డాక్టర్ వి.జయప్రకాశ్, సులోచన,దైవాజ్ఞ శర్మ, ఈ కవి సమ్మేళనంలో అత్యధికంగా మహిళలు పాల్గొనడం విశేషం,

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

చందుర్తి / ప్రభాతవార్త చందుర్తి మండల ఎన్గల్ గ్రామానికి చెందిన వార్డు సభ్యుడు మెరుపుల రవి అప్పుల బాధతో శుక్రవారం ఆత్మహత్యకు పాల్పడగా బాధిత కుటుంబాన్ని రాష్ట్ర వార్డు మెంబర్ల సంఘ సభ్యులు శనివారం పరామర్శించారు, బాధిత కుటుంబానికి 10,000 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు,ఈ కార్యక్రమంలో రాష్ట్ర వార్డు సభ్యుల సంఘం అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్,రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు గోపాల్,కరీంనగర్ మహిళా జిల్లా అధ్యక్షురాలు తిరుమల, లక్షీ ్మ నారాయణ , రాష్ట్ర కార్యదర్శి చంద్రగిరి వెంకటేష్, అధికార ప్రతినిధి నాగుల సాంబయ్య గౌడ్,రాజన్న సిరిసిల్ల మహిళా అధ్యక్షురాలు గంగ జమున,వెంకటరమణ, బోయిన్ పల్లి మండల అధ్యక్షులు రవి వర్మ, సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు ఎదురుగట్ల అజయ్, స్తంభంపల్లి గ్రామ సర్పంచ్ బొంగాని అశోక్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



వేములవాడ వార్త

వర్షాలు కురవాలని మర్రిగడ్డలో బతుకమ్మ ఆటలు

చందుర్తి / ప్రభాతవార్త



వర్షాల కురవాలని చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామం లోని గ్రామ పంచాయతీ వద్ద మహిళలు ప్రత్యేకంగా బతుకమ్మలు ఆడి వరుణ దేవుడిని వేడుకున్నారు. వర్షాభావ పరిస్థితులు నెలకొన్నందున, విత్తనాలు వేసిన సమయానికి వర్షం పడకపోవడంతో సామూహికంగా బతుకమ్మను పేర్చి "వరుణ దేవా కరుణించవా" అంటూ పాటలు పాడుతూ సంప్రదాయబద్ధంగా ఈ ఆట ఆడారు. గ్రామంలోని ఉపాధి హామీ పనులు చేసే మహిళలందరూ ఒకచోట చేరి, నీటి బిందెల కు పూలతో బతుకమ్మలను అలంకరించి వీధుల్లో ఊరేగింపుగా వెళ్లి వర్షాలు పడాలని, చెరువులు నిండాలని, పంటలు సమృద్ధిగా పండాలని కోరుకుంటూ దేవతలను వేడుకుని పాటలు పాడారు. బతుకమ్మ పాటలు పాడుతూ, బతుకమ్మ చుట్టూ తిరుగుతూ ఆటలు ఆడటం వల్ల వరుణ దేవుడు ప్రసన్నుడై వర్షాలు కురిపిస్తాడని గ్రామాల్లోని మహిళలు విశ్వసిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దూది మనిషా శ్రీనివాస్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి కవిత, ఫీల్డ్ అసిస్టెంట్ రమా, వార్డు సభ్యులు ఉపాధి హామీ కూలీలు, మహిళలు మనం పాల్గొన్నారు.

పద్మశాలి సదస్సుకు తరలిన ఉద్యోగ సంఘం నాయకులు

చందుర్తి / ప్రభాతవార్త



తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం సదస్సు హైదరాబాద్ లో జరగగా కరీంనగర్ జిల్లా పద్మశాలి ఉద్యోగుల కార్యవర్గం సభ్యులు హైదరాబాద్ లో జరిగిన పద్మశాలి ఉద్యోగుల రాష్ట్ర సదస్సుకు కరీంనగర్ జిల్లా అధ్యక్షులు చిందం శ్రీనివాస్ ఆధ్వర్యంలో తరలి వెళ్లారు, ఉద్యోగుల సంఘం నాయకులు వంగ రవీందర్, దీకొండ భూమయ్య, అసోసియేట్ ప్రెసిడెంట్, ఒడ్నాల చంద్రమోళి, అసోసియేట్ ప్రెసిడెంట్, మిట్టపల్లి రాజేంద్ర ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్, కొలిపాక కావ్య, వైస్ ప్రెసిడెంట్, మంచికట్ల రవి, ట్రెజరర్,గూడెల్లి నర్సయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ,మేరుగు వెంకటరమణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ, జల్ద భూమేశ్వర్, జాయింట్ సెక్రెటరీ,దూస శ్రీనివాస్, పబ్లిసిటీ సెక్రటరీ, కుమారస్వామి, పబ్లిసిటీ సెక్రటరీ, కూరపాటి వెంకటరమణ, ఆర్గనైజేషనల్ సెక్రటరీ, కొండా వెంకట్రజం, జాయింట్ సెక్రటరీ, దిడ్డి ప్రదీప్, ఆఫీస్ సెక్రటరీ, గట్టు రమేష్, జాయింట్ సెక్రటరీ, గడ్డం బుచ్చయ్య,ఇ.సి. మెంబెర్, గాజుల రమేష్ తదితరులు హైదరాబాద్ కు తరలి వెళ్లారు, ఈ సదస్సు కు రాష్ట్ర అధ్యక్షులు ఈగ వెంకటేష్ శర్మ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అన్ని శాఖల్లో పనిచేస్తున్న పద్మశాలి ఉద్యోగులందరు పరస్పరం సహకరించుకోవాలని పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం చేయాలన్నారు. సదస్సు లో పలు తీర్మానాలు చేసినారు. పద్మశాలి ఉద్యోగుల రాష్ట్ర సదస్సు లో కరీంనగర్ జిల్లాలో చేసిన పలు సహాయ, సేవా కార్యక్రమాల గురించి జిల్లా అధ్యక్షులు చిందం శ్రీనివాస్ సభలో వివరించారు, ఈ సదస్సుకు రాష్ట్రం నుండి అన్ని జిల్లాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

అక్రమాలను నిలదీసినందుకు మాపై దాడులు

చిన్న ఓదాల గ్రామస్థుల ఆరోపణ

మంథని రూరల్ ప్రభాతవార్త:

మంథని మండలం చిన్న ఓదాల గ్రామంలో అటవీ భూముల కబ్జాలు, అక్రమ ఇసుక రవాణాను ప్రశ్నించినందుకే మోతుకు రాజబాబు అనే వ్యక్తి తమపై దాడులు చేసి, ఇప్పుడు తమపైనే అసత్య ప్రచారాలు చేస్తు,పోలీస్ స్టేషన్లో తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నారని చిన్న ఓదాల గ్రామానికి చెందిన చిట్టవేన హరీష్, మోతుకు అశోక్ లు ఆరోపించారు. శనివారం మంథని ప్రెస్ క్లబ్‌లో వారు విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న ఓదాల గ్రామానికి చెందిన మోతుకు రాజబాబు కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడినని చెప్పుకుంటూ గ్రామంలో అక్రమాలకు పాల్పడుతున్నారని వారు ఆరోపించారు. సుమారు ఐదు ఎకరాల అటవీ భూమిని కబ్జా చేసి సాగు చేస్తున్నారని, ఆ కబ్జాను అడ్డుకునేందుకు ప్రయత్నించిన తమపై దుర్భాషలాడుతూ కక్ష పెంచుకుని దాడులకు పాల్పడ్డారని పేర్కొన్నారు.గ్రామంలో ట్రాక్టర్లు, లారీల ద్వారా అక్రమంగా ఇసుక రవాణా జరుగుతోందని, ఆ విషయాన్ని ప్రశ్నించినందుకు తమపై దాడులు చేయడంతో పాటు తమపైనే పోలీస్ స్టేషన్‌లో తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నారని ఆరోపించారు.ఇటీవల జరిగిన ఘటనకు ఎలాంటి సంబంధం



లేని మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ పేరు, గ్రామ సర్పంచ్ నాగుల రాజయ్య పేరును ఈ వివాదంలోకి లాగడం ఆశ్చర్యకరమని వారు వ్యాఖ్యానించారు.అటవీ భూముల కబ్జాలపై సంబంధిత అటవీ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని, అధికారులు కూడా కబ్జాదారులకే వత్తాసు పలుకుతున్నరని ఆవేదన వ్యక్తం చేశారు.తమపై రాళ్లతో దాడి చేశారని, నానా దుర్భాషలాడారని, ఆ ఘటనకు సంబంధించిన వీడియోను విలేకరులకు చూపుతున్నామన్నారు.అటవీ భూముల కబ్జాలు, అక్రమ ఇసుక రవాణాపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు అధికారులను కోరారు.ఈ విలేకరుల సమావేశంలో గ్రామస్తులు చిట్టవేన గణపతి, మోతుకు భాస్కర్, జంజర్ల మొగిలి తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన సర్పంచ్

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని మండలంలోని ఎక్లాస్‌పూర్ గ్రామపంచాయతీ పరిధిలో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను శనివారం గ్రామ సర్పంచ్ బొడ్డు రజిత శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో ఈ పనులు చేపట్టినట్లు తెలిపారు.గ్రామంలోని 1వ వార్డులో ప్రాథమిక పాఠశాల నుంచి తోట శ్రీనివాస్ ఇంటి వరకు సీసీ రోడ్డు నిర్మాణం చేపడుతున్నామని, ఈ రహదారి పూర్తయితే స్థానిక ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం అవుతాయని సర్పంచ్ తెలిపారు. గ్రామ అభివృద్ధే తమ లక్ష్యమని, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బండి లావణ్యశంకర్, పంచిక దేవేందర్, గంట ప్రశాంత్, గుడిమల్ల తిరుపతి, గువ్వల రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పెరవేన లింగయ్య యాదవ్, మాజీ ఎంపీటీసీ పెండ్లి ప్రభాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ కార్యదర్శి పెరవేన రాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాధారపు నితీష్, గ్రామ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

రెడ్డి సంఘం అధ్యక్షుడి పరామర్శ

మంథని ప్రభాతవార్త:



మంథని మాజీ జెడ్పిటిసి మూల సరోజన భర్త పురుషోత్తం రెడ్డి ఇటీవల వ్యవసాయ పనుల్లో ప్రమాదవశాత్తు గాయపడగ శనివారం మంథని రెడ్డి సంఘం అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి పరామర్శించారు. నివాసానికి వెళ్లి ప్రమాద వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం గౌరవ అధ్యక్షుడు ఎం ఎస్ రెడ్డి, కార్యదర్శి ఎలుక సత్తిరెడ్డి, సభ్యులు కేకే రెడ్డి, లంబు ప్రభాకర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఓటర్ జాబితాలో నమోదు కావాలి

6వవార్డ్ కౌన్సిలర్ పోతరవేన శ్రీలత క్రాంతి



మంథని ప్రభాతవార్త: అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఓటర్ జాబితాలో తమ పేరును నమోదు చేసుకోవాలని మంథని మున్సిపల్ 6వ వార్డ్ కౌన్సిలర్ పోతారవేన శ్రీలత క్రాంతి అన్నారు. శనివారం 6వ వార్డ్ పరిధిలో నిర్వహిస్తున్న ఓటరు నమోదు సవరణ ప్రక్రియ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను సేకరిస్తూ సర్వే నిర్వహించే వారికి సహాయ సహకారాలు అందించారు.అర్హత ఉన్న ప్రతిఓటరు పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదై ఉండేలా బిఎల్ఓ లతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో ప్రజలందరూ సహకరించి అవసరమైన వివరాలు అందించాలని కోరారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన మాజీ జెడ్పీటిసి

రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండలం ఆదివారం పేట గ్రామానికి చెందిన అయినాల రాజమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులు శనివారం మాజీ జెడ్పిటిసి మైదం భారతి వరప్రసాద్ పరామర్శించారు. మృతురాలు చిత్రపటానికి పూల మాలలతో నివాళులు అర్పించారు. రాజమ్మ మృతి పట్ల ఆ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు 25 కేజీల బియ్యం రెండు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఆరెల్లి విజయ చెవుల సౌజన్య వినోద్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చింతల శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.



మంథని వార్త



రైతు భరోసా పథకానికి దరఖాస్తులు చేసుకోండి

ఏవో డాక్టర్ నవ్య



మంథని ప్రభాతవార్త:

మంథని మండలంలోని కొత్త పట్టదారు పాస్ పుస్తకాలు పొందిన అర్హులైన రైతుల నుండి రైతు భరోసా పథకం కింద దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం అయినట్టు మండల వ్యవసాయ అధికారి డాక్టర్ నవ్య తెలిపారు. ఈ నెల 15 నాటికి భూ భారతి ఆధారంగా పాస్ పుస్తకాలు పొందిన రైతులు మాత్రమే దరఖాస్తుకు అవకాశం ఉందని తెలిపారు. దరఖాస్తు చేసుకునే రైతు దరఖాస్తు ఫారం,బ్యాంక్ పాస్ బుక్, పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు తో పాటు ఫోటో వ్యవసాయ విస్తరణ అధికారులు వద్ద , దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే రైతు బరోసా పథకం లో నమోదైన రైతులు మళ్ళీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని తెలిపారు.

రైతు భరోసా పథకానికి దరఖాస్తుల ఆహ్వానం

మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్



రామగిరి ప్రభాతవార్త

జూన్ 15వ తేదీ లోపు కొత్త పట్టాదారు పాసుబుక్ పొందిన రైతులందరూ రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ తెలిపారు. రైతు భరోసా పథకం సమర్పణకు జూలై 5 తేదీ లోపు దరఖాస్తులు సమీప వ్యవసాయ విస్తరణ అధికారులకు సమర్పించాలని తెలిపారు. కొత్తగా పట్టాదారు పాస్ బుక్ వచ్చిన రైతులు దరఖాస్తు ఫారం తో పాటు పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్ ఆధార్ కార్డు జిరాక్స్ బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ తో ఏఈఓ లను కలవాలని తెలిపారు. ఆదివారం పేట క్లస్టర్ లో 27 మంది రైతులు, కల్వచర్ల క్లస్టర్ లో 25 మంది రైతులు సుందిళ్ల క్లస్టర్లు 22 మంది రైతులు కొత్త పట్టాదారులు ఉన్నట్లు తెలిపారు.

త్రాగునీటి ఎద్దడికి పూర్తి చర్యలు

పైప్ లైన్ పనులు ప్రారంభించిన సర్పంచ్ ప్రతిమ



రామగిరి ప్రభాతవార్త రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని రాంనగర్ లో త్రాగునీటి ఎద్దడికి పూర్తి చర్యలు చేపట్టామని సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు అన్నారు. రామ్ నగర్ లో పునరావాస కాలనీలో ఏర్పాటు చేసుకున్న ప్లాట్లలో శనివారం పైపులైను పనులను ఆమె ప్రారంభించారు గత కొన్ని రోజులుగా త్రాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉందని స్థానికులు సర్పంచ్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఆమె స్పందించి పైప్ లైన్ పనులను ప్రారంభించారు. రామ్ నగర్ లోని బొడ్రాయి పోచమ్మ టెంపుల్ మధ్యలో ఉన్న ఈ ప్రాంత వాసులకు నీటి ఎద్దడి తీర్చడానికి ఈ పైప్ లైన్ పని ఎంతో దోహద పడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యులు బత్తిని ప్రశాంత్, అల్లి రమేష్, పున్నం మనితేజ, సెక్రెటరీ గంగుల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

టీచర్ పోస్టులకు దరఖాస్తు

ఓదెల,ప్రభాతవార్త: ఓదెల మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ లో పీజీటీమ్యాథమెటిక్స్, మరియుపిజిటిఎకనామిక్స్ పోస్టులకు ఖాళీలకు గాను ఈ పోస్టులు తాత్కాలిక గంటల ఒప్పంద ప్రాతిపదికన భర్తీ చేయబడతాయనిఅర్హతలు పిజిటి మ్యాథమెటిక్స్, ఎంఎస్సీ మ్యాథమెటిక్స్ ఉత్తీర్ణులై బీఈడీ అర్హత కలిగి ఉండాలి ఉండాలి 9వ తరగతి నుండి ఇంటర్మీడియట్ స్థాయి విద్యార్థులకు బోధించగల అర్హత ఉండాలి ఆసక్తి కలిగిన అభ్యర్థులు బయోడేటా తో పాటు విద్యారత జిరాక్స్ పత్రాలను మోడల్ స్కూల్లో జూన్ 30న దరఖాస్తు కు చివరి రోజు డెమో తేది ఒకటి జులై బుధవారం ఉంటుందని మరిన్ని వివరాల కోసం సెల్ నెంబర్ 99 492 604 77కు సంప్రదించగలరని ప్రిన్సిపాల్ ఎం శిరీష తెలిపారు

అపరిశుభ్రంగా మాంసం విక్రయిస్తే లైసెన్స్ రద్దు

- విక్రయదారులకు మేయర్ మహంకాళి స్వామి హెచ్చరిక
-శివాజీనగర్ మార్కెట్‌లో ఆకస్మిక తనిఖీ
-కాలువల్లో మాంసం వ్యర్థాలు వేస్తే కఠిన చర్యలు
-చెత్త, ఆక్రమణలు తొలగింపు.. జరిమానాలకు ఆదేశం
-లయన్స్ క్లబ్ సేవలను అభినందించిన మేయం

గోదావరిఖని ,ప్రభాతవార్త:



అపరిశుభ్ర వాతావరణంలో మాంసం విక్రయాలు నిర్వహిస్తే లైసెన్సులు రద్దు చేసి మార్కెట్ నుంచి ఖాళీ చేయిస్తామని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి హెచ్చరించారు. వార్డు సందర్శనలో భాగంగా శనివారం 39వ డివిజన్ శివాజీనగర్ కూరగాయల మార్కెట్‌ను డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, స్థానిక కార్పొరేటర్ తిప్పారపు మానసతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా మాంసం దుకాణాల వద్ద నెలకొన్న అపరిశుభ్ర పరిస్థితులపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మున్సిపల్ చెత్త వాహనాలకు వ్యర్థాలు ఇవ్వకుండా నిల్వ ఉంచడం, మాంసం వ్యర్థాలను కాలువల్లో వేయడం గమనించి ఇకపై ఇలాంటి చర్యలు పునరావృతమైతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పశువధశాలను తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు.వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున పరిశుభ్రత పాటించాలని మేయర్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే సుమారు రూ.4 కోట్లతో మార్కెట్ అభివృద్ధి పనులు చేపడుతుండగా, విక్రయదారులు అపరిశుభ్రంగా మార్చడం సరికాదన్నారు.దుకాణాల ముందు పేరుకుపోయిన చెత్త, రాళ్లు, ప్లాస్టిక్ కవర్లు, శిథిల వస్తువులను వెంటనే తొలగింపజేశారు. తాత్కాలికంగా ఒకే విధానంలో రేకులు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. చిన్న, పెద్ద కాలువల్లో పూడిక తొలగింపు, పిచ్చి మొక్కలు, మట్టి తొలగింపు పనులు చేపట్టారు. నిషేధిత ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే జరిమానాలు విధించాలని, చెత్తను బయట వేస్తే పరిమాణాన్ని బట్టి జరిమానా వసూలు చేయాలని అధికారులను ఆదేశించారు. కూరగాయల వ్యర్థాల రీసైక్లింగ్‌కు చర్యలు తీసుకోవాలని, మార్కెట్ పక్కన 40 అడుగుల వెడల్పుతో కొత్త రహదారి నిర్మాణంపై ఇంజినీరింగ్ అధికారులకు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం ఆధ్వర్యంలో సానిటేషన్ స్పెషల్ డ్రైవ్‌లో పాల్గొన్న మున్సిపల్ సిబ్బందికి అల్పాహారం అందజేశారు. లయన్స్ క్లబ్ నిర్వహిస్తున్న అల్పాహార పంపిణీ కార్యక్రమం వెయ్యి రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వాహకులు తానిపర్తి విజయలక్ష్మి & గోపాలరావు, బంక రామస్వామి, రాజేందర్, తిలక్ చక్రవర్తి, తిప్పారపు శ్రీనివాస్ తదితరులను మేయర్ అభినందించారు.

ప్రభుత్వం దివ్యాంగుల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి

దివ్యాంగులకు త్వరలో ఇంటర్ తరగతులు ప్రారంభం

హెలెన్ కెల్లర్ 146వ జయంతి వేడుకల్లో సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



"వైకల్యం విజయానికి అడ్డంకి కాదు... ఆత్మవిశ్వాసం లేకపోవడమే అసలైన అడ్డంకి. శరీరానికి పరిమితులు ఉండొచ్చు... కానీ సంకల్పానికి ఎలాంటి పరిమితులు ఉండవు" అని దివ్యాంగులు, వయోవృద్ధులు మరియు ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సాధికారత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.ప్రపంచానికి పట్టుదల, ఆత్మవిశ్వాసం, అచంచల సంకల్పానికి ప్రతీకగా నిలిచిన హెలెన్ కెల్లర్ 146వ జయంతి సందర్భంగా శనివారం హైదరాబాద్‌లోని దివ్యాంగుల సంక్షేమ శాఖ రాష్ట్ర సంచాలకుల కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ... హెలెన్ కెల్లర్ జీవితం ప్రపంచానికి శాశ్వత స్ఫూర్తి అని పేర్కొన్నారు. కేవలం 19 నెలల వయసులో చూపు, వినికిడి రెండింటినీ కోల్పోయినా ఆమె తన సంకల్పబలంతో ప్రపంచ చరిత్రలో చెరగని ముద్ర వేసిందన్నారు. తన గురువు ఆన్ సలివన్ మార్గదర్శకత్వంలో స్పర్శ ద్వారా విద్యను అభ్యసించి, దృష్టిశ్రవణ వైకల్యం ఉన్న తొలి డిగ్రీధారిణిగా చరిత్ర సృష్టించడమే కాకుండా రచయిత్రిగా, వక్తగా, సామాజిక సేవకురాలిగా కోట్లాది మంది దివ్యాంగులకు స్ఫూర్తిగా నిలిచిందని కొనియాడారు."ఆమె చీకటిలో జీవించింది... కానీ ప్రపంచానికి వెలుగు చూపించింది. హెలెన్ కెల్లర్ ఒక వ్యక్తి కాదు... పట్టుదల అనే పదానికి ప్రత్యక్ష రూపం" అని మంత్రి పేర్కొన్నారు.

సంక్షేమం నుంచి సాధికారత వైపు తెలంగాణ ప్రయాణం

గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం దివ్యాంగులను కేవలం సంక్షేమ పథకాల లబ్ధిదారులుగా కాకుండా సమాజ నిర్మాణంలో భాగస్వాములుగా తీర్చిదిద్దే దిశగా కట్టుబడి పనిచేస్తోందని మంత్రి తెలిపారు.దివ్యాంగుల వివాహ ప్రోత్సాహకాన్ని రూ.1 లక్ష నుంచి రూ.2 లక్షలకు పెంచడం, స్కూటీలు, ఎలక్ట్రిక్ మొబిలిటీ వాహనాలు, సహాయక పరికరాల పంపిణీ, ఆన్‌లైన్ దరఖాస్తుల ద్వారా రెండున్నరేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో సుమారు 2,000 మంది లబ్ధిదారులకు పారదర్శకంగా సహాయం అందించామని వెల్లడించారు.దివ్యాంగ ఉద్యోగులు తమకు అనుకూలమైన ప్రాంతంలో బదిలీలు పొందేందుకు జీవో నెం.34 ద్వారా అవకాశం కల్పించడం ఈ ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయమని పేర్కొన్నారు.దివ్యాంగ విద్యార్థుల ఉన్నత విద్యకు ప్రాధాన్యమిస్తూ కరీంనగర్, మహబూబ్‌నగర్, మిర్యాలగూడలో ప్రస్తుతం పదో తరగతి వరకు ఉన్న ప్రత్యేక పాఠశాలలను త్వరలో ఇంటర్మీడియట్ వరకు విస్తరించే చర్యలు చేపడుతున్నామని తెలిపారు.దివ్యాంగుల సంక్షేమానికి సంబంధించి అడ్వైజరీ బోర్డు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ప్రత్యేక పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయుల వేతనాల్లో ఆలస్యం జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుందని చెప్పారు.దివ్యాంగుల పెన్షన్‌ను ప్రస్తుతం ఉన్న రూ.4,000 నుంచి రూ.6,000కు పెంచే దిశగా ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందని, త్వరలో దీనిపై నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు.అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్ల పథకంలో దివ్యాంగులకు వారి కోటా ప్రకారం ప్రాధాన్యతనిస్తూ ఇళ్ల కేటాయింపులు జరుగుతున్నాయని, సన్నబియ్యం పంపిణీ వంటి సంక్షేమ కార్యక్రమాల్లోనూ వారికి ప్రత్యేక ప్రాధాన్యం కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా, శిశు సంక్షేమ, దివ్యాంగులు, వయోవృద్ధులు మరియు ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సాధికారత శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, తెలంగాణ వికలాంగుల సహకార సంస్థ చైర్మన్ ముత్తినేని వీరయ్య, దివ్యాంగుల శాఖ సంచాలకురాలు శైలజ, కార్పొరేషన్ జనరల్ మేనేజర్ ప్రభంజన్, వివిధ దివ్యాంగ సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చెరువు కుంటల అక్రమాలను తొలగించాలని కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:జగిత్యాల పట్టణ సరిహద్దుల్లోని చెరువులు, కాలువల ఆక్రమణలపై మాజీ మంత్రి, బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. జీవన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.పట్టణ పరిధిలోని మోతే,తిమ్మాపూర్,ముప్పాల చెరువుల ముంపు సమస్యలను, కాలువల ఆక్రమణలను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేస్తూ శనివారం ఆయన జగిత్యాల జిల్లా కలెక్టర్‌కు ఒక వినతి పత్రాన్ని సమర్పించారు. ఒకవైపు చెరువులను,కాలువలను పూర్తి చెరువు మట్టం మధ్యంతర రక్షణ వలయం తో సహా సంరక్షించడం ప్రభుత్వ కనీస బాధ్యత అని చెప్తూనే,మరోవైపు అధికారుల కళ్ళ ముందే ఆక్రమణలు జరగడం దారుణమని ఆయన పేర్కొన్నారు.ముఖ్యంగా జగిత్యాల పట్టణంలోని పురాతన భూమి శిస్తు కార్యాలయాలను కూల్చివేయగా వచ్చిన భవన శిథిలాలను గుట్టుచప్పుడు కాకుండా తెచ్చి,ఈ చెరువుల పూర్తి చెరువు మట్టం పరిధిలో పరివాహక కాలువల్లో పోసి పూడ్చివేయడానికి ప్రయత్నిస్తున్నారని జీవన్ రెడ్డి ఆరోపించారు. ప్రభుత్వ స్థలాల నుండి వచ్చిన వ్యర్థాలతోనే ఇలా బహిరంగంగా జలవనరులను నిర్వీర్యం చేయడం స్థానిక ప్రజానీకాన్ని తీవ్ర ఆశ్చర్యానికి గురిచేస్తోందని,తాను గతంలో శాసనమండలి సభ్యుడిగా ఉన్న సమయంతో పాటు,వివిధ సందర్భాల్లో స్వయంగా ఈ ఆక్రమణల ఉదంతాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ,వారి నుండి ఎలాంటి స్పందన లేకపోవడం అత్యంత విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు చేశారు.

ధర్మపురి వార్త

ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై ఈఆర్ఓ సమీక్ష

ధర్మపురి,ప్రభాతవార్త



ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియపై స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో శనివారం సమీక్ష సమావేశాలు నిర్వహించగా, మెట్ పల్లి ఆర్డిఓ,ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి నరసింహారావు ముఖ్యఅతిథిగా హాజరై పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ లో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని, ప్రక్రియలో ఎలాంటి లోపాలు జరగకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం ధర్మపురి పట్టణంలో నిర్వహిస్తున్న ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్,రెవిన్యూ అధికారులు, అంగన్వాడి సూపర్ వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ విస్తరణ అధికారి వినయ్ కుమార్‌కు ఐదు గ్రామాల రైతుల ఘన వీడ్కోలు

బదిలీపై వెళ్తున్న ఏఈఓకు ఆత్మీయ సన్మానం

సపంట నమోదు, రైతు బీమా, డిజిటల్ సమాచారంలో వినయ్ కుమార్ సేవలను కొనియాడిన అన్నదాతలు



పెద్దపల్లి ప్రభాతవార్త: పెద్దపల్లి వ్యవసాయ క్లస్టర్ పరిధిలో గత ఎనిమిది సంవత్సరాలుగా వ్యవసాయ విస్తరణ అధికారిగా (ఏఈఓ) విశేష సేవలు అందించి, ఇటీవల సాధారణ బదిలీల్లో భాగంగా బదిలీ అయిన వినయ్ కుమార్‌కు ఐదు గ్రామాల రైతులు ఘనంగా వీడ్కోలు పలికారు. శనివారం చీకురాయి గ్రామ రైతు వేదికలో పెద్దపల్లి, చందపల్లి, బందంపల్లి, రంగంపల్లి, చీకురాయి గ్రామ శివార్ల రైతుల ఆధ్వర్యంలో ఆత్మీయ వీడ్కోలు సభ నిర్వహించి, ఆయనను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ, ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని వినయ్ కుమార్ ముందంజలో ఉండి విజయవంతం చేశారని కొనియాడారు. ముఖ్యంగా పంటల నమోదు, రైతు భరోసా, రైతు బీమా, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, పీఎం కిసాన్, పంట నష్టపరిహార అంచనా, రైతు కార్డుల నమోదు మరియు ప్రకృతి వ్యవసాయ ప్రోత్సాహంలో ఆయన నిరంతరం శ్రమించారని గుర్తు చేసుకున్నారు. రైతు వేదికలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, క్షేత్రస్థాయిలో రైతులకు సమకాలీన పంటల సమగ్ర యాజమాన్య పద్ధతులను బోధించేవారని తెలిపారు. వ్యవసాయానికి సంబంధించిన ఎలాంటి సమాచారమైనా ప్రతి గ్రామానికి ప్రత్యేకంగా వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి, క్షణాల వ్యవధిలో రైతులకు చేరవేస్తూ డిజిటల్ సేవలు అందించారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో చీకురాయి గ్రామ సర్పంచ్ ఓదెల శ్రీనివాస్, ఉప సర్పంచ్ బాలసాని ప్రవీణ్, వార్డు సభ్యులు జక్కుల... జగన్, చేలుకల సదయ్య, చేలుకల మల్లేశం, పెంచాల శ్రీకాంత్ పాల్గొన్నారు. అలాగే పెద్దపల్లి మున్సిపల్ 11వ వార్డు కౌన్సిలర్ పూదరి మహేందర్, రైతు ప్రతినిధులు నర్ర కుమారస్వామి, నర్ర సదయ్య, పూరేళ్ళ శంకరయ్య, శంకరి స్వామి, నర్ర కొమురయ్య, మొండెద్దుల సతీష్, మొండెద్దు రాయమల్లు, నర్ర రవి, గండు రంగయ్య, లక్కాకుల లింగయ్య, గాండ్ల శంకరయ్య, రౌతు శ్రీనివాస్, కోతుల వెంకటేశం, ఐదు గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వస్త్ర పరిశ్రమ అభివృద్ధి, కార్మికుల సంక్షేమమే లక్ష్యం

◉కార్మికుల ఉపాధి కల్పనకు చర్యలు

◉ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :





సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధి, కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. ఇందిరమ్మ మహిళా శక్తి చీరల వస్త్ర సేకరణ, నేతన్న పొదుపు పథకం ప్రారంభ కార్యక్రమం సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో శనివారం టెస్కో మరియు చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించగా, ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, దేవాదాయ శాఖ , సాంకేతిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ , జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పలు ప్రతిష్టాత్మక పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. ఆడబిడ్డల ఆత్మగౌరవం పెంపొందించాలని, నాణ్యమైన చీరలు అందించాలని సదుద్దేశంతో.. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కు రూ. 300 కోట్ల బాకాయిలు చెల్లించామని గుర్తు చేశారు. గత ఏడాది కోటి చీరలు ఉత్పత్తి చేయించామని, ఈ ఏడాది మొదటి విడత కింద మూడు కోట్లకుపైగా మీటర్ల ఇందిరా మహిళా శక్తి చీరల ఆర్డర్ ఇచ్చామని, ఇందులో 91 లక్షల మీటర్ల చీరలు ఇప్పటివరకు ఉత్పత్తి చేశారని వెల్లడించారు. గత ఏడాది కోటి చీరలు పంపిణీ చేశామని గుర్తు చేశారు.4000 మంది మరమగ్గాల కార్మికులు,1500 మంది అనుబంధ రంగాల కార్మికులకు ఉపాధి దొరుకుతుందని వెల్లడించారు.సిరిసిల్ల వస్త్రపరిశ్రమ బాధ్యులు కార్మికులు ఉపాధి భవిష్యత్తుపై ఎలాంటి ఆందోళన చెందవద్దని సూచించారు.సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధి లక్ష్యంగా రూపాయలు 50 కోట్లతో యార్న్ బ్యాంక్ ఏర్పాటు చేశామని, క్రెడిట్ పై వస్త్ర పరిశ్రమకు అందిస్తున్నామని తెలిపారు. కామన్ ఫెసిలిటీ సెంటర్, తదితర వసతులపై సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్తామని వెల్లడించారు. సిరిసిల్లలో అధునాతన యంత్రాలు తీసుకురావాలని సూచించారు.

సిరిసిల్లలో నాణ్యమైన చీరలు ఉత్పత్తి

కోటి మంది మహిళలకు కోటి చీరలు అందించాలని ఉద్దేశంతో ఇందిరా మహిళా శక్తి చీరల ఉత్పత్తి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని దేవాదాయ శాఖ , పర్యావరణ, అటవీ శాస్త్ర మరియు సాంకేతిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ తెలిపారు. త్వరలో రెండో చీర ఆకు పచ్చ రంగు చీరలు ఇవ్వనున్నామని వివరించారు. సిరిసిల్ల చీరకు మంచి గుర్తింపు వస్తుందని తెలిపారు. త్వరలో మరిన్ని వసతులు అందుబాటులోకి రానున్నాయని పేర్కొన్నారు. ధర్మవరం, కంచి నమూనా లో ఇక్కడ కూడా వస్త్ర పరిశ్రమలో ఉత్పత్తులు తయారు అవుతున్నాయని వివరించారు. ఉపాధి అవకాశాలు మరిన్ని పెరుగుతున్నాయని పేర్కొన్నారు.సిరిసిల్ల టెక్స్టైల్ ఇండస్ట్రీలో 2.0 మొదలు అయిందని తెలిపారు. నేతన్న పొదుపు పథకం (త్రిఫ్ట్) కార్మికుల కోరిక మేరకు రెండేళ్ల కాల పరిమితితో ప్రారంభిస్తున్నామని వెల్లడించారు. ఈ పథకం ద్వారా మరమగ్గాల, అనుబంధ రంగాలకు చెందిన 5,534 మంది కార్మికులకు లబ్ధి చేకూరుతుందని వెల్లడించారు. ఈ స్కీమ్ ద్వారా వచ్చే డబ్బులు వారి కుటుంబాలకు ఉపయోగ పడుతాయని తెలిపారు. గత ఏడాది 12 కోట్ల రూపాయలను కార్మికులకు పంపిణీ చేశామని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప, ఆర్డీఓ శ్రీధర్ బాబు, తహసీల్దార్ మహేష్, చేనేత జౌళి శాఖ అధికారులు, వార్డు కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

పెద్దపల్లిలో విప్ అభివృద్ధి, సంక్షేమం హవా!!

రూ.40 లక్షలతో పాఠశాల అదనపు గదుల ప్రారంభం

రూ.10 లక్షల సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

ఈ నెల 30 నుంచి 'రైతు భరోసా' జమ

కళ్యాణలక్షి ్మ చెక్కుల పంపిణీ

క్రీడా టోర్నమెంట్‌లో విజేతలకు బహుమతులు

ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు

జూలపల్లి,ప్రభాతవార్త:





జూలపల్లి మండలం చీమలపేట గ్రామంలో శనివారం ప్రభుత్వ విప్,పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రూ. 40 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఉన్నత పాఠశాల అదనపు తరగతి గదులను ఆయన ప్రారంభించారు.అనంతరం రూ. 10 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సి.సి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.ఈ



సందర్భంగా 10 మంది లబ్ధిదారులకు రూ. 10.01 లక్షల విలువైన కళ్యాణలక్ష్మి, షాదీముభారక్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని, ఈ నెల 30 నుండి రైతుల ఖాతాల్లో 'రైతు భరోసా' నిధులు జమ అవుతాయని ప్రకటించారు.గతంలో వడ్ల కటింగ్‌లతో రైతులను ముంచిన బిఆర్ఎస్ నేతలు, ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. అర్హులైన ప్రతి పేదవానికి రూ. 5 లక్షల ఇందిరమ్మ ఇల్లు ఇప్పించే బాధ్యత తనదేనన్నారు. అనంతరం తన సోదరుడు చింతకుంట సుధాకర్ రావు జ్ఞాపకార్థం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు వేడుకల్లో పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు.చీమలపేట గ్రామాభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని, అంగన్‌వాడీ భవనం, గ్రామపంచాయతీ రిపేర్ల కోసం మరో రూ. 7 లక్షలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చెర్మన్ కొమ్మ పోచాలు,సర్పంచ్ లంక స్వామి,ఉపసర్పంచ్ తొంటి మధుకర్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు తొగరు శ్రీనివాస్,ఉపాధ్యక్షులు నాంపల్లి సంపత్ కుమార్,అధికారులు తాహసిల్దార్ దత్తు ప్రసాద్,ఎంపీవో శేషయ్య సూరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు,లోక జలపతి రెడ్డి,బొజ్జ శ్రీనివాస్,పుల్లూరి వేణుగోపాల్ రావు,ఉప సర్పంచులు దాడి మనోహర్,కోరికంటి హరికిషన్,దారబోయినర్సింగ్ యాదవ్,మెతుకు కాంత్తయ్య,సిరికొండ కొంరయ్య,కందుకూరి అంజయ్య,బండీ స్వామి,కార్యకర్తలు,పెద్ద సంఖ్యలో మహిళా సంఘాల సభ్యులు,గ్రామ ప్రజలు అధిక పాల్గొన్నారు.

గ్రామాల్లో శాంతి భద్రతను కట్టుదిట్టం చేయాలి

◗ కరీంనగర్ సీపీ గౌస్ అలమ్

తిమ్మాపూర్, ప్రభాత వార్త :



గ్రామాల్లో శాంతి భద్రతలను మరింత కట్టుదిట్టం చేయాలని, ప్రజా సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిష్కరించాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ అలమ్ పేర్కొన్నారు. శనివారం పోలీస్ శాఖ లో పరిపాలనా దక్షత, పారదర్శకతను పెంపొందించే చర్యల్లో భాగంగా తిమ్మాపూర్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో సీపీ వార్షిక తనఖీలను నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయరికార్డుల నిర్వహణ, పెండింగ్ కేసుల పురోగతి, ప్రజల ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియల సామార్థంపై ప్రత్యేక దృష్టి సారించారు. తనిఖీల్లో భాగంగా కార్యాలయ ప్రాంగణంలోని అంతర్గత, బాహ్య పరిసరాల పరిశుభ్రతను సీపీ నిషితంగా పరిశీలించారు. తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పరిధిలోని స్టేషన్ రికార్డులు, పెండింగిలో ఉన్న క్రిమినల్ కేసులు, వాటి ధర్యాప్తు పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించారు. తిమ్మాపూర్ సర్కిల్ పరిదిలోకి వచ్చే మూడు పోలీస్ స్టేషన్లు తిమ్మాపూర్, ఎల్ యం డి కాలనీ, చిగురుమామిడిల పని తీరు పై సుదీర్ఘ సమావేశం నిర్వహించిన సీపీ శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ కు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, స్థానిక సమస్యలపై చర్చించారు.అనంతరం మాట్లాడుతూ ప్రస్తుత సర్కిల్ పరిధిలోని అన్ని రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉందని, కేసుల దర్యాప్తు పురోగతి ఉందని సంతృప్తి వ్యక్తం చేశారు.సుమారు నెలరోజుల క్రితమే బాధ్యతలు స్వీకరించిన సర్కిలిన్స్పెక్టర్ బొల్లం రమేష్ అపుడే సర్కిల్ పరిధిలోని అన్ని గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజా సమస్యలను స్వయంగా తెలుసుకుంటున్నాడని అభినందించారు. అనంతరం కార్యాలయం ఆవరణలో మొక్కను. నాటారు. కార్యక్రమంలో కరీంనగర్ రూరల్ ఏ సీపీ విజయ్ కుమార్ ఎస్సై లు అన్వర్,నరేందర్ రెడ్డి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మెట్ పల్లి లయన్స్ క్లబ్‌కు అంతర్జాతీయ అవార్డు రావడం హర్షణీయం

◆లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారంలో జువ్వాడి

మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త:



మెట్‌పల్లి లయన్స్ క్లబ్ సేవలకు గుర్తింపుగా అంతర్జాతీయ అవార్డు రావడం హర్షనీయమని రాష్ట్ర వెల్మ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు పేర్కొన్నారు. శుక్రవారం రాత్రిమెట్‌పల్లి లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర వెల్మ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వెల్మల శ్రీనివాసరావు అధ్యక్షుడిగా, బొమ్మల శివ కార్యదర్శిగా, జోగ జగదీశ్వర్ కోశాధికారిగా ప్రమాణ స్వీకారం చేశారు.ముఖ్య అతిథిగా హాజరైన జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ మెట్‌పల్లి లయన్స్ క్లబ్ మూడు మండలాలు, పట్టణంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి, క్యాన్సర్, గుండె సంబంధిత వైద్య శిబిరాలు, దయాబెటిస్ పరీక్షలు వంటి సేవా కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. ఈ సేవలకు గుర్తింపుగా క్లబ్‌కు అంతర్జాతీయ అవార్డు రావడం గర్వకారణమని పేర్కొన్నారు. లయన్స్ క్లబ్‌కు స్థలం కేటాయించాలని కోరిన విషయాన్ని త్వరలోనే పరిశీలిస్తానని హామీ ఇచ్చారు.లయన్ ఎన్. రాజారెడ్డి మాట్లాడుతూ మెట్‌పల్లి లయన్స్ క్లబ్ రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచిందని, 12 ఉచిత కంటి శిబిరాల ద్వారా 350 మందికి కంటి చికిత్సలు అందించామని తెలిపారు. బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి సహకారంతో మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలాల్లో క్యాన్సర్ పరీక్షలు నిర్వహించడం విశేషమన్నారు.నూతన అధ్యక్షుడు వెల్మల శ్రీనివాసరావు మాట్లాడుతూ సభ్యులు మరోసారి తనపై నమ్మకం ఉంచి అధ్యక్ష బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి క్లబ్ ప్రతిష్ఠను మరింత పెంచేందుకు కృషి చేస్తానన్నారు.అనంతరం నూతన కార్యవర్గ సభ్యులను శాలువాలతో సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో పోహార్ తుకారం, ఇల్లెందుల శ్రీనివాస్, దొంతుల ఆంజనేయులు, పోలీస్ శ్రీనివాస్, మర్రి భాస్కర్‌తో పాటు లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.